# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక




[redacted]



[redacted]



సంక్రాంతి శుభాకాంక్షలు 2007

DIVYA RAMIREDDIGARI
AGE- 14 YRS


**Visit TFAS Home Page http://www.tfas.net January – February 2007**



Telugu Fine Arts Society (TFAS)
c/o, Satya Nemana
32 Orchard Avenue West
Holmdel, NJ 07733



PRSRT STD
US Postage PAID
Permit# 1766

Return Service Requested

# Booming Investments!!

## Hyderabad Properties!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors,** promoted by **NRIs from USA**, has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.
2. Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.
3. The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.*
4. Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.

## Invest in Hyderabad and get Profited !!!

*Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad:** We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

***Correspond:***
**buy_sell@lakshmirealtors.com**

Lakshmi Realtors

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar, Ameerpet, Hyderabad - 73, A.P., India
Tel: 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100, Farmington Hills, MI - 48334.
Tel: 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

**Our website: www.lakshmirealtors.com**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి: 24 సంచిక: 1

జనవరి - ఫిబవరి 2007

**Editor: Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri



**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**


## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President/TFAS Information | 5 |
| మనసులువిప్పాలి - మోహన్ వల్లభజోస్యుల | 7 |
| Teacher – Madhavi Bhavaraju | 7 |
| జీవనపయనం - మంగళాకందూర్ | 9 |
| ఏలాగుర్తించను - యదుకులభూషన్ - | 16 |
| చందమామరావె - వసంతబాలమోహన్‌దాస్ - | 16 |
| జీవనరాగం-మాలెంపాటిఇందిరాప్రియదర్శిని | 17 |
| తెలుగునేర్పుదాంరండి - రాధ కాశీనాధుని - | 24 |
| నాపుట్టినదేశాన్ని - ఎస్.వి.రామారావు - | 28 |
| ఉయ్యాలపండుగ-యేలూరిపాటి ఆంజనేయశర్మ- | 30 |
| మెఱుపులు -- వేమూరి వేంకట రామనాధం | 34 |


**ముఖచిత్రం:**

**సంక్రాంతి పోటీ ముగ్గులు**

( See pages 5 and 26)

## మా మాట

తెలుగు కళా సమితి సభ్యులకు తెలుగు జ్యోతి సంపాదకవర్గం తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈసంపుటి 24, సంచిక 1. అంటే జ్యోతికి 23 సంవత్సరాలు నిండి, 24 వచ్చిందన్నమాట. మొదటి సంచిక జనవరి 1984 లో. ఏప్రిల్ 1992 లో 100వ సంచిక ప్రత్యేకసంచికగా ప్రచురించిన సంపాదకుడు కిడాంబి రఘునాథ్‌ని తెలుగు కళా సమితి సన్మానించడం జరిగింది. అయితే ఇప్పుడు ఒక ఏడాది ఆగి వచ్చేఏడు 25వ పుట్టినరోజు పండుగ చేద్దాం జ్యోతికి.

ఇక్కడ మనం పని, ఇల్లు, పిల్లలతో మునిగి అవసరమైన పుస్తకాలు చదవడానికే కాలం సరిపోదు, తెలుగుజ్యోతి చదవడానికి ఎవరికి కుదురుతుంది అని అనుకుంటూంటాను. అయినా కొంతమంది చదివి తమ అభిప్రాయలను చెప్తారు ఏపార్టీలోనో కలిసినప్పుడు. కాని పార్టీకోసం ఆగవద్దు. మీఅభిప్రాయాలు మాకు email, phone ద్వారా కూడా అందజేయవచ్చు.

తెలుగు జ్యోతిలో సాధారణంగా మనసంఘ సమస్యలను ప్రతిబింబించే కథలు, వ్యాసాలు, మనలను ఏదో ఊహాలోకంలోకి తీసికొనివెళ్ళే గేయాలు, అప్పుడప్పుడు చందస్సుతో పద్యాలు ఉంటాయి. కాని ఇవన్ని పెద్దవాళ్ళు పెద్దవాళ్ళకోసం రాసిన రచనలు. మనపిల్లలకి ఏమీలేవు. పదిహేను సంవత్సరాల క్రితం తెలుగు జ్యోతిలో నాలుగు పేజీలు పిల్లలు తమ సమస్యల గురించి రాసిన రచనలకోసం కేటాయించాము. నలుగురు పిల్లలు ఈపేజీలు నింపి పిల్లల తెలుగుజ్యోతి నడిపారు కొన్ని నెలలు. ఈపిల్లలు ఇప్పుడు కాలేజీలయి, ఉద్యోగాలు, పిల్లలతో సతమతమౌతూ వాళ్ళ పిల్లలకు ఎంత, ఎలా తెలుగు దనాన్ని నేర్పాలా అని ఆలోచిస్తున్నారు. రాయడంలో ఆసక్తి ఉన్న పిల్లలను తల్లి దండ్రులు ప్రోత్సాహించి పిల్లల రచనలను తెలుగు జ్యోతికి పంపమని మా మనవి. పిల్లల రచనలు ఇంగ్లీషులోనే ఉండవచ్చు. పెద్దవాళ్ళు కూడా పిల్లల, సాంఘిక సమస్యలను చర్చించవచ్చు, తమ రచనల ద్వారా పిల్లలకు సలహాలివ్వవచ్చు.

-- **భావరాజుమూర్తి**

See page 5 for advertisement donations. The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS.

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com



# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**
**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

## From the President ...

We had a very well attended Sankranthi celebration on Jan 21. We were somewhat overwhelmed by the large response and we will try to be better prepared at future events. Children as young as 2 years old participated and it was a pleasure to watch them perform. The artistic value of the performance was also very high. I want to compliment the parents and the teachers for their hard work and the results are rewarding. There was a magic show by a teenager which attracted a lot of attention and cheers. We need to spot and encourage talent like this among our youth.

We have Trimurthy day celebration on March 24 (see the flyer on page 32), and Ugadi celebration on April 14. We are planning a play directed by Appajosyula Satyanarayana garu for Ugadi. Please mail the trustees with your ideas and suggestions. We also need volunteers for both days for various tasks; please mail me if you can help out.

Of late some our members have been approaching the trustees with concerns about political events in India and the alleged actions of certain groups dishonoring the beliefs of the population. These may offend our sense of fair play. The trustees, however, feel that TFAS is not the appropriate forum to raise or discuss these issues. We strongly feel that we should remain faithful to the bylaws of TFAS, a non-sectarian forum for literary and cultural activities.

By the way, have you heard cabin announcements in Telugu on an international flight? Lufthansa has a recorded announcement on the Frankfurt-Hyderabad sector. I complimented them on that. British Airways has all announcements in Bengali for flights to and from Kolkata. Let me know if you hear these on India's flag carrier, Air India!

\- Ramakrishna Eleswarapu

**Sankranthi Rangoli Muggulu Competition Results**

Under 5 years age group:
Sanjay Goturu – First
Anitha – Second
7 to 8 years age group:
Krishna Goturu – First
Natasha Reddy – Second
Medha – Third
Above 8 years age group:
Divya Ramireddy – First
Apoorva Mallampati – Second

**Sankranthi Fancy Dress Competition Ranks**

1. Keertana Kothapalli 2. Alekhya Gunturi
3. Aditya Gunturi 4. Priya Bhargava
4. Srikar Gudimetla 4. Srinath Gandham
5. Rohit Abhishek 5. Krishna Uppaka
6. Aditya Gunturi 7. Lalasa 8. Likhita Khambham

**TFAS Ugadi Celebration - April 14**

Competitions will be conducted in:
1. Singing Telugu folk (Janapadam) songs
2. Telugu Folk Items (like Budabukkala vadu, Sodi, Haridasu, etc.), costumed presentations
3. Prime Minister Sri Manmohan Singh has recently given a call, 'Come, Engage with the New India'. We want Senior children (age 13-19) to debate on: "Engage with India? Yes and how, or no and why not."

Competition categories: Sub Jr: 4 to 7 years, Jr: 8 to 12, Senior: 13 to 19.

Details and venue will be posted on TFAS website shortly.

**Advertisement Rates**
**Effective January 1, 2007**

TFAS appreciates the support of advertisers to meet part of Telugu Jyothi publication expenses.
Annual Advertisement Rates:
Half page inside: $200 (one issue: $50)
Half & Half inside (half page ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (one issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: $600
Sponsorship without advertisement:
Full page per year: $200
Full magazine per issue: $600

Thanks for sponsoring half page with their advertisement in Telugu Jyothi:
- ✓ Cosmic Stone & Tile Outlet
- ✓ Immediate Care Psychiatric Center
- ✓ Livingston Pediatrics
- ✓ Pediatric & Adolescent Care Associates
- ✓ Progressive Realty
- ✓ Venkaiah Dama

Thanks for sponsoring full page for a year in Telugu Jyothi with a contribution of $200:
- ✓ Radha Narumanchi in honor Carnatic musicians.
- ✓ Vaidehi Sasidhar in memory of her grandmother Chepuri Saraswati Devi.
- ✓ Bharati Bhavaraju in memory of her parents Turaga Ramarao and Lalita.

New Membership or Renewals: Please download the application form from www.tfas.net
Please inform address and telephone changes to membership@tfas.net to avoid TFAS paying postage for returned magazines with incorrect address.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

# PROGRESSIVE REALTY PARTNERSHIP

**Dr. H. S. Gopalaswamy**
33 King Arthur Ct., New City, NY 10956
Phone: (845) 708-0011

**Mr. Venkaiah Dama**
143-02 45th Ave. Flushing, NY 11355
Phone: (718) 886-1034

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years


## మనసులు విప్పాలి

మనసులు విప్పాలి మనము కనులే తెరవాలి
ముదమున సరిపడ రాగము చూపాలి, అనురాగమె చూపాలి
గాలి వాన మంటా మన్ను, చెట్టు చేమ కొండా కోన
మనసున నుండాలీ, మన బతుకుతో కలవాలి.
మనకే, మనవే..

పవనమునాపే పర్వత పంక్తులు, వనముల పెంచే వర్షపు జల్లులు
పాడిని యిచ్చే పషుపక్ష్యాదులు, పంటల నిచ్చే నదీజలములు,
మనకే, మనవే..

పిట్టా పురుగు, పువ్వూ చెరువులు మన శుభానికేనండి, వాటిని -
దర్శించండి..అ అ అ అ ...
వినుకో, వినుకో..

శ్వాసను పంచే వసుధ మాతయు, వెలుగుల నిచ్చే సూర్యచంద్రులు
మేధను నిలిపే నక్షత్రములు, స్థావరమొసగే అకాశముయు
వినుకో, వినుకో..

మన యునికికె మూలము మర్చి పోకండి, వీటికి స్థానము నివ్వండి,
ధన్య వాదము చెప్పండి...అ అ అ అ ... మనసుని విప్పాలి...
(వరస అనుకరుణ: "మల్లీశ్వరి" లో "పరుగులు తీయాలి, గిత్తలు ఉరకలు వేయాలి ..")

-- మోహన్ వల్లభజోస్యుల

## TEACHER - WE SALUTE YOU!

**T**he divine form of wisdom, it is you!
**E**merging like tides to submerge ignorance;
**A** beacon of light to warn of evil and vice;
**C**ulminate misty thoughts into pearls of ideas;
**H**arness the potential of juvenile minds and
**E**volve them into colorful wings of knowledge.
**R**eaping bright careers are we, with seeds that you have sown.

**W**oven intricately are you into our lives.
**E**verlasting and nostalgic are these ties.

**S**ymbols of knowledge;
**A**dorned by humility;
**L**oving as a parent and friend;
**U**nabated craving for learning,
**T**ogether make you a role model,
**E**ngraved in us is all goodness you nurtured.

**Y**our blessings we always need;
**O**we so much to you;
**U**nanimously we honor you.

- **Madhavi Bhavaraju** (Teachers Day, Sept 5, 2006)

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

# జీవన పయనం

- మంగళాకందూర్, ఫాండ్ లాక్, WI

కృష్ణవేణి ఇండియా వచ్చి ఐదు వారాల పైగానే అయింది. బళ్ళారి నుండి చెన్నయ్ వచ్చి పది రోజులయింది. ఇప్పుడిప్పుడే చెల్లి (half-sister) తో స్నేహం, దగ్గరితనం పెరుగుతున్నది. చదువు, స్నేహితులతో కలిగే చిన్నచిన్న సమస్యలను తనతో చర్చిస్తూ, సలహాలడుగుతున్నది. తన సలహాల ఫలితం, ప్రభావం తనపై నమ్మకాన్ని కలిగించి, తనతో కలివిడిగ వుండటమేగాక, ఫ్రెండ్స్ కు కూడా పరిచయం చేస్తున్నది సరూ. వారు కృష్ణవేణి అభిప్రాయాలకు విలువనివ్వటం సరూకు బాగ నచ్చింది.

ఆంటీ మీద తనకు బాగ నమ్మకం కలిగింది. తనను ప్రేమగా చూడటమేగాక, ఇంట్లో మెంబరులాగ మసలసాగింది తనతో. ప్రాక్టికల్గ ఆలోచిస్తుంది ఆంటీ. ఇప్పుడు ఈ ఇల్లు తనది అనే భావం కలుగుతోంది కృష్ణవేణికి.

"ఆంటీ, మీతో కొన్ని విషయాలు డిస్కస్ చేయాలి. ఓ అరగంట నాకోసం కేటాయిస్తారా?"

"దానికేం భాగ్యం! ఇంట్లో అయితే ఫోన్స్, కాలింగ్ బెల్స్, మెయిల్ లాంటి అడ్డంకులుంటాయి. ఓ పని చేద్దాం. నాన్నగారు ఈ సండే ఇంట్లో వుండరు. టెన్నిస్, లంచ్ వున్నాయి. కాశ్ కూడా ఫ్రెండ్స్ తో బయట లంచ్ చేసి, మూవీకి వెళ్ళి వస్తాట్ట సాయం కాలం. సండే అంతా మనదేనన్నమాట ఇంట్లో."

"ఊహూ, అదేం కుదరదు. మనం కూడా ఏదైనా స్టార్ హోటల్ కెళ్ళి, బ్రంచ్ చేద్దాం."

"పర్ఫెక్ట్ మమ్మీ. లేడీస్ డే ఔట్ అన్నమాట, ఆ రోజు. అలాగే ఏదైనా మూవీకి వెళ్దాం మమ్మీ"

"దేనికెళ్దామంటావు?"

"రేవతి తీసిన 'ఫర్ మిలేంగ్' కు వెళ్దామా ఆంటీ. ఎయిడ్స్ గురించి బాగా తీసిందని చదివాను."

"అబ్బా బోర్ అట. మా ఫ్రెండ్స్ చెప్పారు. డాక్యుమెంటరీలా వుంది, సెకండ్ హాఫ్ కోర్ట్ సీన్స్ తో డ్రాగింగా వుందట"

"అయితే దేనికెళ్దామంటావు సరూ?. నీకేదీ ఒకపట్టాన నచ్చదు కద. అన్నింటికీ ఏదో వంక పెడతావు. పోనీ సతీ సావిత్రి, రామాయణం, సీతారామ కల్యాణం----" ఆట పట్టిస్తూ అంది.

"మమ్మీ ఇనఫ్. నవ్ (now) సీరియస్. పేజ్ 3 కు వెళ్దాం. పాటలు బాగున్నాయి. కుంకగా శర్మ, సంధ్యా మృదుల్ బాగా యాక్ట్ చేసారట."

హయాట్, రాడిసన్, డేస్ ఇన్, పార్క్, పార్క్ షెరటాన్, తాజ్, కన్నెమర... సవేరా.... ఇలా కొత్త పాత స్టార్ హోటల్స్ ఎన్నో వున్నాయి చెన్నయ్‌లో.

కాని, GRT గ్రాండ్ డేస్ కు వెళ్దాం అన్నారు ఆంటీ. ఎందుకంటే, అందులోని కాపర్ రెస్టారెంట్ లో వాడే కాపర్ కట్లరీ అంటే ఆవిడకు ఇష్టం.

ఆ రెస్టారెంట్ లో ఫస్టు ఫ్లోర్ కెళ్ళి కిటికీ దగ్గర కూర్చున్నారు. బయటి దృశ్యాలు చూస్తూ తినటం, మాట్లాడటం అంటే చాల ఇష్టం కృష్ణవేణికి. అపిటైసర్స్ గాను నాచోస్ విత్ లెస్ చీజ్ అర్డర్ చేసారు. త్రాగడానికి అందరూ డయట్ స్ప్రెయిట్, కోక్, పెప్సీ, తీసుకున్నారు. సల్సాతో నాచోస్ వచ్చాక తమ మాటలకు డిస్టర్బెన్స్ వుండకూడదని, లంచ్‌కు కూడా ఆర్డర్ ఇచ్చారు. అందరూ బేబీ కార్న్ సూప్ కావాలన్నారు. కృష్ణవేణి స్పయిసీ పాస్టా, ఆంటీ వెజ్జీ స్యాండ్‌విచ్, సరూ చైనీస్ నూడుల్స్ ఆర్డర్ చేసి, ముప్పావుగంట తర్వాత తీసుకురమ్మన్నారు లంచ్.

క్రిస్పీగ వున్న నాచోస్ ను కొరుకుతూ "చెప్పు కృష్ణా ఏమిటి సంగతులు. మనల్ని ఇక్కడ ఎవరూ డిస్టర్బ్ చెయ్యరు".

"నా జీవితం, ఫ్యూచర్ గురించి ఆంటీ. కెనడాలో ఒంటరిగ వుండి, బయటవారిని నావారు అనుకోవటం కన్నా, ఫ్యామిలీతో కలసివుండటంలోని ఆనందమేమిటో మీ వద్ద చవిచూసాను"

"అంతకన్నా కావల్సిందేమిటీ? నీవు మాతో వుండటం వల్ల మాకేమీ ఇబ్బంది లేదు. నీ నడవడి, ప్రవర్తన మాకెంతో నచ్చాయి. నిన్ను మా పెద్దమ్మాయని అనుకుంటాం."

"ఔను అక్కా. ఇక్కడే వుండిపో. నీ కంపెనీ నాకెంతగానో నచ్చింది. కాశ్ వున్నాడంటే, వాడిదంతా డిఫెరెంట్ నేచర్."

"నాన్నగారు ఏమంటారో ఆంటీ"

"ఆయనేం అంటారు! మనం అంతా కలసి కలివిడిగ వున్నామంటే ఆయనకేం ప్రాబ్లెమ్? ఆ విషయమై నీవేమీ చింత చేయకు. నీకు కంఫర్టబుల్గ అనిపిస్తే చాలు. ఓ 6 నెలలు ట్రై చెయ్. ఆ తర్వాత ముందు ఏం చేయాలనేది నీకు నీవే నిర్ణయించు. ముందుగ ఏదైనా మల్టీ నేషనల్ కంపెనీలో జాబ్‌కు ట్రై చెయ్. అది మోస్ట్ important ప్రస్తుతానికి. నా ఫ్రెండ్స్ ద్వారా నేను కూడా ప్రయిత్నిస్తా."

"థాంక్యూ సోమచ్ ఆంటీ"

"మనలో మనకు థాంక్స్ ఏమిటి?"

"how sweet అక్కా. I am very happy. నా ఫ్రెండ్స్‌కు ఫోన్ చేసి చెప్పనియ్. నాకన్నా వారే ఎక్కువ సంతోషిస్తారు."

"నా గురించి మీకేమైనా ఇబ్బంది -----"



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

" Don't talk rubbish అక్కా. నాకు ఇంట్లో కంపెనీ లేక బోర్ గా ఉంటే నీవు రక్షించావ్"

"నిజం కృష్ణా. నీవు మాలో బాగా కలసిపోయావు. నిన్ను కలవడం మొదటిమారైనా ఈ 2, 3 వారాలలో నీవేమిటో బాగ తెలుసుకున్నా. నీ క్వాలిటీస్‌లో సగం మా సరూలో వుంటే ఎంత బాగుండేదని నేను అనుకుంటాను."

"ఓగాడ్ అదేమో అంటారే. మొదటొచ్చిన చెవులకన్నా వెనక వచ్చిన కొమ్ములు వాడి అని. నాకన్నా నీవంటేనే మమ్మీకి గురి చూడు అక్కా"

"అయితే నీకు జెలసీగ వుందా?"

"నాకెందుకు మమ్మీ జెలసీ. గర్వంగా ఫీల్ అవుతున్నా."

"సరే సరే. లంచ్ వచ్చిందిగ. ఇక నీ ప్రతాపం దానిమీద చూపు."

ఫోర్క్, నైఫ్‌తో ప్యాస్టా తింటూ చుట్టూ చూసింది కృష్ణవేణి. రెస్టారెంట్ ఫుల్‌గ వుంది. అరిటాకుల్లో వడ్డించారు అందరికీ సాంప్రదాయాన్ని పాటిస్తూ.

కాంటినెంటల్ ఫుడ్ కూడా సర్వ్ చేస్తున్నారు. ఫోర్క్‌తో ఎంతో ఇష్టంగా తింటోంది సరూ. ఆంటీకు చిప్స్ చాలా ఇష్టమంది. తనకయితే బేక్‌డ్ చిప్స్ బాగ నచ్చుతుంది.

లంచ్ అయ్యాక సత్యం కాంప్లెక్స్ కెళ్ళాం. టికెట్ కౌంటర్ లో క్యూ బాగానే వుంది. హిందీ సినిమాలను కూడా బాగ ఆదరిస్తున్నారు చెన్నయ్ వాసులు. 15 ఏళ్ళ క్రితం హిందీ సినిమాలంటే అంత మోజు వుండేది కాదని, ప్రస్తుతం క్రేజ్ బాగానే వుందని ఆంటీ చెప్పారు. తెలుగు సినిమాలు కూడా 4-5 థియేటర్లలో క్రొత్తవి వస్తున్నాయట.

ఇంటర్ మిషన్ లో బయటికొచ్చారు. కాఫీ, స్నాక్స్ ఆ రద్దీలో తెచ్చుకోవటం కష్టం అనుకుంది కృష్ణవేణి. కాని, సరూ అవలీలగ ఆ గుంపులో జొరబడి తెచ్చింది.

మూవీ బాగానే వుంది. అందుకే అది హిట్ అయింది. సహజత్వానికి దగ్గరగ వుండటంవల్ల నచ్చింది కాబోలు అందరికీ. టివీ స్టార్ సంధ్యామృదుల్ బాగ చేసింది. ఇక అపర్ణాసేన్ కూతురు కుంకణ గురించి చెప్పేదేముంది! తన సహజ నటనతో నేషనల్ బెస్టు యాక్టర్ అవార్డ్ తెచ్చుకొంది. మిస్టర్ అండ్ మిసెస్ అయ్యారు సినిమావల్ల.

* * * *

"ఆంటీ ఇవాళ నేను హిగిన్ బాథమ్స్ కెళ్ళి, లైబ్రరీకి కూడా వెళ్ళి వస్తాను నింపాదిగ. లంచ్ బయట తీసుకుంటా. ఈవెనింగ్ మీరు వచ్చేలోగా వచ్చేస్తా."

"జాగ్రత్తగ వెళ్ళగలవు కద. బస్ రూట్స్ తెలుసుగా. లేకపోతే ఆటోలో వెళ్ళు. అనవసరంగా రిస్క్ తెచ్చుకోకు."

"నోరుందికద! ఎవరిని అడిగినా చెబుతారు. కంగారు పడకండి."

"అలా కాదమ్మా. నీకు టామిల్ రాదుకద"

"ఫరవాలేదు. ఈ చెన్నయ్ వాళ్ళు చాలా మంచివారు. ఇంగ్లీషులో అడిగితే బాగానే సమాధానం చెబుతారు. మా ఫ్రెండు చెప్పింది. యు.పి., బీహార్ లలో ఇంగ్లీషులో మాట్లాడితే ఎగతాళి చేయటమేగాక, జవాబు చెప్పరట."

"సరే మరి అప్లికేషన్స్ పంపావా?"

"ఆ... అందుకే రెఫరెన్స్ కోసం వెళ్తున్నా. ఇంటర్వ్యూలకు ప్రిపేర్ అవాలికద!"

"గుడ్ లక్"

"థాంక్యూ"

అన్నా సలై (Mount Road) లోని హిగిన్ బాథమ్స్ లోని రాక్స్ తిరగేస్తూ, తనకు కావలిసిన పుస్తకాలు విడిగ వుంచుకొని గంటపైగానే గడిపింది కృష్ణవేణి. బుక్స్ బిల్లింగ్ వద్ద ఒకతను డాష్ ఇవ్వగ కొన్ని పుస్తకాలు క్రింద పడ్డాయి. సారీ చెబుతూ అతను వాటిని తీసి ఇచ్చాడు. ఆ పుస్తకాలను చూస్తూ,

"మీరు ఏదైనా ఇంటర్వ్యూకు వెళ్తున్నారా?"

"ఎందుకలా అడుగుతున్నారు?"

"నేను కూడా వీటినే తీసుకున్నాను చూడండి. నా పేరు రమణి ---- మీరు ---"

"I am కృష్ణవేణి -- మీరు తెలుగువారా?"

"ఎందుకలా అనుకున్నారు. మాది హైదరాబాద్. మా ఫ్రెండు దగ్గరికొచ్చాను. 2, 3 వారాలు ఇక్కడే వుంటాను."

"మీ పేరు అలా అనిపించింది. దేనికి అప్లై చేసారు? నేను సత్యం, టి సి ఎస్---"

"అరే నేను కూడా వాటికే అప్లై చేసా! what a coincidence. అన్నట్టు లంచ్ టైమ్ అయిందికద. మన కలయికకు గుర్తుగ నేను మీకు స్పెన్సర్ ప్లాజలో ట్రీట్ ఇస్తా. రాండి ప్లీజ్."

"సరే పదండి అయితే"

అతనితో మాట్లాడుతుంటే ఎంతో స్నేహంగ వుంది. క్రొత్తగ అనిపించటం లేదు. స్పెన్సర్ ప్లాజ ఎప్పుడూ బిజీగ వుంటుంది. సెకండ్ ఫ్లోర్ లో వున్న ఫుడ్ కోర్ట్‌కు వెళ్ళారు. ఇండియన్, కాంటినెంటల్ ఏదికావాలన్నా దొరుకుతుంది.

"కృష్ణగారు, సబ్ స్యాండ్‌విచ్ కావాలా?"

ఏమిటో ఒకరకంగ వుంది వాసన్ ఇక్కడ. నాకెందుకో నచ్చలేదు.

"పోనీ పిజ్జా ----"

"నేను కెనడా నుండి వస్తే మాత్రం అవే తింటాననుకున్నారా? నాకు ఇండియన్ ఫుడ్ బాగా ఇష్టం"





## *Tulip Travel*

**Ph. (973) 457-5450; fax: 908-879-8620; tuliptravel@gmail.com, www.tulipfly.com**

**Please call us and enjoy hassle free holidays to exciting destinations.**

**Crusie Packages, International and Domestic packages**
**to Caribbean, Mexico, Hawaii, Europe, Canada, Australia, New Zealand, China, and USA.**

**Airline, Hotel and Car reservations at all the destinations.**

**Call**

**Anita**

**Please make use of our professional services the next time you are making vacation/travel plans.**

**5 Heath Dr, Chester NJ 07930**

**NJ / NY Properties**

Residential and Commercial

For our Latest Rates Visit:

**www.columbiamtg.com**

**Contact: Anil Agrawal**

Most trusted name in business for 14 years!!

No Surprises at Closing. Guaranteed!!

**(609) 799-5639**

E-mail: loan@columbiamtg.com

5 Brians Way, Princeton Junction, NJ 08550



Licensed Mortgage Banker, NJ Dept. Of Banking & Insurance. Registered Mortgage Broker, NY Dept. of Banking.

"అయితే ఓకె. నాకు ఇంట్లో అమ్మ వండే వంటకాలే చాలా ఇష్టం. ఎప్పుడైనా అమెరికా వెళ్ళే ఛాన్స్ వస్తే రెండువారాల ముందు వారి ఫుడ్ అలవాటు చేసుకుంటాను."

"మీరంత శ్రమ పడనవసరం లేదు. పెద్ద సిటీస్ లో ఇండియన్ గ్రోసరీస్ సులభంగ దొరుకుతాయి. పైగా ఇండియన్ రెస్టారెంట్స్ కూడా చాలానే వున్నాయి."

"అయితే పదండి. సంగీత్‌లో ఇడ్లీ, మైసూర్ బోండా చాలా బాగుంటాయి."

"బట్, డచ్ అయితే బాగుంటుంది కద!"

"నా ట్రీట్ అని ముందుగానే చెప్పాను కద!"

"అయితే కాఫీ నేను ఇప్పిస్తాను. వద్దనకూడదు. నాకు కూడ తృప్తి కావాలికద."

"మీ ఇష్టం బాబు! మీరు బాగ మొహమాటస్తుల్లా వున్నారు."

రమణి చెప్పినట్లుగ ఇడ్లీలు బాగ మృదువుగ, పువ్వులాగ వుండి చట్నీ, సాంబారులో రుచిగ వుంది. మైసూర్ బోండా కూడ చాలా బాగుంది. కాఫీ త్రాగుతూ,

"మీ టేస్టు నిజంగా బాగుంది సుమా" అంది కృష్ణ.

"థాంక్స్. మీ తదుపరి ప్రోగ్రామ్ ఎమిటి?"

"లైబ్రరీకు వెళ్ళాలి కొన్ని రెఫరెన్స్ కోసం"

"అరే తిరిగి coincidence! నేను కూడా అక్కడికే. మా ఫ్రెండుకు చెప్పే వచ్చాను, రాత్రికి కాని కనబడనని."

"వెరీ గుడ్ పదండి. ఆటోనా, బస్సా?"

"ఇంకా సంపాదనాపరుణ్ణి కాదుగా. బస్సులోనే వెళ్దాం."

"నచ్చిందండీ మీ తీరు"

ఇద్దరూ లైబ్రరీలో కావలిసినవి తీసుకొని, ఫోన్ నెంబర్స్ నోట్ చేసుకొన్నారు. బై బై చెప్పి ఎవరిదారిన వారు వెళ్ళిపోయారు. సాయంత్రం ఆంటీకి రమణి గురించి చెబితే,

"భలేగ కుదిరారే మీరిద్దరూ!" అంటూ ఆశ్చర్యపోయారు ఆవిడ.

* * * *

ఇంటర్వ్యూకు పిలుపు వస్తే సత్యంకు వెళ్ళింది కృష్ణవేణి. కెనడాలోని తనకు గల అనుభవం వల్ల తప్పకుండా జాబ్ వస్తుందని ఎంత నమ్మకం వుండినా టెన్షన్ వుండటం సహజమే కద!

హాయ్...

ఎవరు చెప్మా అని తిరిగి చూసి ఆశ్చర్యపోయింది. పైగా నొచ్చుకొంది, రమణికి ఫోన్ చేసి తన ఇంటర్వ్యూ సంగతి చెప్పలేదే అని.

"సారీ రమణి ---"

"నో.. నో.. నేను కూడా సారీ చెప్పాలి అయితే. అగైన్ కోయిన్స్‌డెన్స్. ఇద్దరకి ఇక్కడనే ఇంటర్వ్యూకు పిలుపు వచ్చింది. Best of luck."

"same to you "

ఇక మీదట టచ్‌లో వుండాలని అనుకున్నారు ఇద్దరూ. ఈ సంఘటన ఆంటీకు ఆశ్చర్యమనిపించింది.

మరో రెండు వారాలలో ఇద్దరూ సెలక్టయి అఫీసులో జాయిన్ అయాక ఆంటీ మనస్సులో ఓ విషయం తళుక్కుమంది. ఇది దైవలీల అనుకుంది.

జాబ్‌లో చేరి ఆరు నెలలయింది. ప్రతి రోజూ లంచ్ టైమ్ లో ఇద్దరూ కలుసుకొని, భోజనం చేసేవారు, జాబ్ విశేషాలు చర్చించుకుంటూ. అడపాదడపా రమణిని ఇంటికి తీసికెళ్ళి అందరితో సరదాగా గడిపేవారు. ఇంట్లో రమణి అందరికీ నచ్చాడు. ముఖ్యంగ ఆంటీకు. ఆవిడకు వంటలో సహాయపడ్తూంటే, ఆంటీ నెమ్మదిగా అతని ఫ్యామిలీ వివరాలు సేకరించింది. తృప్తిగ అనిపించి ధైర్యంచేసి ఓ రోజు కృష్ణ దగ్గర కదిపింది.

"రమణితో నీ పెళ్ళి విషయం మాట్లాడనా?"

"తొందరెందుకు ఆంటీ, ఆయన ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్, వాళ్ళ ఇష్టాఇష్టాలు ఏమీ తెలీదు నాకు."

"నేను అన్నీ తెలుసుకున్నా. తండ్రి లేడు. చెల్లి మాత్రం వుంది. తండ్రి వున్నప్పుడే ఆ అమ్మాయి పెళ్ళి చేసాడట. తల్లి ఇతని మాట దేనికీ కాదనదట. నీవంటే అతనికి మంచి అభిప్రాయం వుంది. ముందు అతని అభిప్రాయం తెలుసుకుని, ప్రొసీడ్ అవనా?"

"నా పెళ్ళికి ఇప్పుడు తొందరెందుకు ఆంటీ? నేను జాబ్‌లో బాగ సెటిల్ అయ్యాక అప్పుడు ఆలోచిస్తాను. కనీసం రెండు, మూడేళ్ళు నా పెళ్ళిమాట తలపెట్టకండి."

"నీ ఇష్టం మరి."

"అక్కా, రమణి చక్కటివాడు, మంచివాడు. బాగ sense of humor వున్నవాడు. చాన్స్ మిస్ చేసుకొని, ఆపైన రెపెంట్ అవకు."

"తొందర పడకూడదు సరూ! మ్యారేజస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్. చూద్దాం ఎవరికి ఎవరిని వ్రాశాడో ఆ దేవుడు."

"నీవు చేసుకోకపోతే నేను చేసుకుంటా జాగ్రత్త!"

"గుడ్ ప్రొసీడ్"

"అబ్బ. . మొండిఘటం"

రెండేళ్ళు గడచిపోయాయి. తిరిగి యాధృచ్చికం జరిగింది వాళ్ళ జీవితంలో. ఇద్దరూ ఒకే ప్రాజెక్ట్ నిమిత్తం షికాగో పంపబడ్డారు. సరూ తన బ్యాచిలర్ డిగ్రీ అయ్యాక మ్యాస్టర్స్ కోసం షికాగో వెళ్ళింది. ముగ్గురూ కలసి ఓ అపార్ట్‌మెంట్ తీసుకున్నారు. పాపులర్ సీరియల్

# Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult*   *Well Visits*   *Immunizations*   *Sick Visits*
*School Physicals*   *Sports Physicals*   *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
▪ Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
▪ JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

త్రీస్ కంపెనీ లాగ వుంది వారి జీవితం. ఇండియాలో అయితే వేలెత్తి చూపుతారేమో గాని, ఇక్కడ అలా వుండటం కామన్! వీరిద్దరి మధ్యా సరూ మంచి కాలక్షేపం.

ఓ నెల పోయాక, ఓ స్నో పడ్తున్న చల్లని రోజు, సరు యూనివర్సిటికెళ్ళాక రమణి అడిగాడు,

"కృష్ణా నా గురించి నీ అభిప్రాయమేమిటి?"

"క్రొత్తగా చెప్పటానికి ఏముంది రమణీ. మనమంతా ఒక కుటుంబం వారిలా కలసిపోయాం కద!"

"ఊహు. . . అదికాదు. ఇండ్యువుజుయల్ గ నేనంటే నీ అభిప్రాయం చెప్పు."

"మంచివారు, తెలివైనవారు, అందంగ మంచి పర్సనాలిటి వున్నవారు"

"అబ్బ. . . చాలు చాలు. ఓ మాట అడగనా?"

"ఏమిటో"

"సూటిగ అసలు విషయానికొస్తున్నా. నిన్ను పెళ్ళిచేసుకోవాలని వుంది. ఏమంటావ్?"

"అరే. తిరిగి కోఇన్సిడెన్స్. నేనూ వారంనుండీ ఇదేమాట మిమ్మల్ని అడగాలనుకుంటున్నా."

"నిజమా?"

"నిజంగా నిజం."

ఈమైల్, ఫోన్ ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఆంటీ చాలా ఆనందించిందని చెప్పనవసరంలేదు కద. తన జీవితం ఇలా సుఖాంతంగ ముగుస్తున్నందుకు ఆంటీకు, ఆంటీలాంటి అమ్మను ఇచ్చిన దేవుడికి కోటి దండాలు పెట్టుకొంది కృష్ణవేణి.

మరో రెండేళ్ళు పోయాక తిరిగి ఎయిర్ ఇండియాలో భర్త, ఒక సంవత్సరం వయసున్న కొడుకు సూరజ్‌తో ఇండియాకు వెళ్తున్న కృష్ణవేణి మనసులో సుమారు ఐదు ఏళ్ళ క్రితం తను ఒంటరిగా కెనడానుంచి ఇండియాకు ప్రయాణమైన విషయం గుర్తుకొచ్చింది. అప్పుడు తన జీవితం నిలకడ లేనిది. భర్త, కొడుకు, ఫ్యామిలీ. . . ఇంతలా తను కుదుటబడుతుందని అప్పుడు లేశమాత్రం ఊహించలేదు. అన్నీ యాదృచ్ఛికంగ, చక్కగ జరిగిందితన జీవనపయనంలో. ఇంతకన్నా ఇంకే స్త్రీ అయినా కోరుకునేది ఏముంది? రమణి నిజంగా జెమ్ అఫ్ ఏ పెర్సన్. తనకు ఇంటా బయటా ఎంతో సహకరిస్తున్నాడు. చిన్నప్పుడు తనను పెంచిన తల్లితండ్రులతో వున్నప్పుడు ఎలా నిశ్చింతగ వున్నదో ఇప్పుడూ అదే భావన కలుగుతోంది రమణి సహకారం వల్ల. ఎంతో తృప్తిగ బాబును ఎత్తుకున్న రమణి చేతిని తనచేతిలోకి తీసుకొని ఎవరూ చూడకుండా ముద్దాడింది. అర్థం చేసుకున్న రమణి ఆమె చేతిని ఆప్యాయంగ నొక్కాడు.

# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla espanol, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances


## ఎలా గుర్తించను?

ఎలా గుర్తించను?
మధ్యాన్నం
పరిగెత్తే గుర్రాలను
దుమ్ము తెరలమధ్య
ఎలా గుర్తించను?
    సాయంత్రం
    ఎగిరే కొంగలను
    మబ్బుతునకల నడుమ
    ఎలా గుర్తించను?
ఏనాడో పోగొట్టుకున్న
కన్నులను
ఇన్ని రెప్పల క్రింద
ఎలా గుర్తించను ?

-- **యదుకులభూషణ్**

## చందమామ రావే

చందమామ రావే
జాబిల్లి రావే
కొండెక్కి రావే
కొండకొట్టి కట్టిన ఈమేడ చూసిపోవే
బండెక్కి రావే
భూమిమీద నున్న జనం
బాధచూసి పోవే
మంచమెక్కి రావే
పెరుగుతున్న జనాభాని
తగ్గించి పోవే
మబ్బులెక్కి రావే
కరువుతో మండుతున్న
కడుపుమంట తీర్చవే
పల్లకెక్కిరావే
పసిపిల్లల చదువు బరువు
తగ్గించిపోవే
దూర దర్శన్ కొంచెం మంచి చేసిపోవే
నేల మీదికి రావే
ఈ లోకం పోకడనీ
వాలకించిపోవే
అన్నీ యివి చూసి మా
అమ్మాయికి లోకరీతి
కొంత చెప్పి పోవే
లోకమెంత మారినా
మారని దొకటుందని
కమ్మనమ్మ మనసొకటే
కల్తీలేనిదని
కక్షలు కాలుష్యాలే
కాక ప్రేమ, అనురాగం
ఇంకా మిగిలియే ఉన్నాయని వచించిపోవే
అయితే అది కనిపెట్టే
తెలివి నీదేయని పోవే
చందమామ రావే
జాబిల్లి రావే

-- వి. వసంతబాలమోహన్‌దాస్

# "స్పృతి తప్పిన జీవన రాగం"

- మాలెంపాటి ఇందిరాప్రియదర్శిని

"అనూ! ఎక్కడున్నావు? త్వరగా రా! నేను ఒక గంటలో బయలుదేరి ఢిల్లీ వెళ్ళాలి. రెండు వారాలు ఉండాల్సిరావచ్చు. బిజినెస్ డీల్ కోసం వెళుతున్నాను. నీవు కూడా నాతోపాటు వస్తే బాగుంటుంది. రెండువారాలు వంటరిగా ఉండాలంటే బోరు కొడుతుంది! ఏమంటావు? ఒక గంటలో బయలుదేరగలవా?" అంటూ సూట్ కేస్ తీసి బట్టలు సర్దుకోవటం మొదలుపెట్టాడు మాధవ్.

"భలేవారే! ఇప్పటికిప్పుడు నేనెలా బయలుదేరతాను. పల్లవికి పరీక్షలు జరుగుతున్నాయి కదా! ప్రశాంత్ మనమిద్దరమూ లేకుండా అన్ని రోజులు, వాడుండగలడా? మీరు వెళ్ళి పనులు చూసుకొని ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా వచ్చేయండి!"

"ఎప్పుడూ ఇలాగే ఏదో ఒకవంక చెబుతావు! ఇద్దరం కలసి సరదాగా రెండువారాలు గడుపుదామంటే, ఎప్పుడూ కుదరదు!"

మాధవ్ గొంతు లోని విసుగు స్పష్టంగా తెలుస్తోంది. అనూరాధ దగ్గరకు వచ్చి అతని నడుము చుట్టూ చేతులు వేసి ముఖంలో ముఖం పెట్టి నవ్వుతూ అన్నది, "మాధవ్! చెట్టాపట్టాలేసుకుని తిరగటానికి, ఎప్పుడుపడితే అప్పుడు బయలుదేరి ట్రిప్పులకు వెళ్ళటానికి మనమిద్దరమే కాదుకదా! మనకు ఇద్దరు పిల్లలున్నారు. వాళ్ళను పెంచి పెద్దచేసే ముఖ్యమైన బాధ్యత ఒకటున్నదని మరిచిపోతే ఎలా?"

"అందుకేగా మనం డబ్బులిచ్చి పనివాళ్ళను పెట్టుకునేది! వాళ్ళు పిల్లలకు కావలిసినవన్నీ అమర్చి స్కూలుకు తీసుకువెళ్ళి తీసుకు వస్తారుకదా!"

"అవును కదా! డబ్బులిస్తున్నాం కదా. వాళ్ళా పని చేయగలరు. అమ్మా, నాన్నా దగ్గర లేని లోటు వాళ్ళు తీర్చగలరా? పల్లవి పరీక్షల సమయంలో ఎంత ఆందోళనగా ఉంటుందో మీకు తెలియదా? ప్రశాంత్ రోజూ రాత్రివేళ మధ్యలో మనదగ్గరకు వచ్చి పడుకుంటూ ఉంటాడు కదా! అన్ని రోజులు వాడు మనమిద్దరమూ లేకుండా ఎలా ఉంటాడు? ఈ సారి పిల్లలకు సెలవలిచ్చినప్పుడు అందరం కలసి వెళదాము. మీ బిజినెస్ మీటింగులతో మీరు బిజీగా ఉంటారు! నేను రోజంతా ఏం చేయనూ? ఈసారికి మీరొక్కరూ వెళ్ళండి."

"సరే నీ ఇష్టం! వెళ్ళగానే ఫోన్ చేస్తాను. పిల్లలు జాగ్రత్త!' అంటూ సూట్ కేస్ తీసుకుని వెళ్ళిపోయాడు మాధవ్.

రోజూ గంటలూ, నిమిషాలూ లెక్కపెట్టుకుంటూ, రెండువారాలూ అతికష్టమ్మీద గడిపింది అనూరాధ! మాధవ్ వస్తానన్న రోజుకు అతనికి నచ్చే వంటకాలన్నీ చేసి, ఇల్లంతా శుభ్రం చేసి వేయికళ్ళతో ఎదురుచూస్తూ కూర్చుంది. టెలిఫోన్ రింగ్ వినిపించి గబగబా పరుగెత్తి వెళ్ళి తీసింది-ఎయిర్‌పోర్ట్ నుండి అయిఉంటుంది. ఫ్లైట్ టైమ్ కే వచ్చిందన్నమాట-అనుకుంటూ

"హలో" అన్నది.

"అనూ! నేను మాధవ్‌ని. నాకు ఈ రోజు ఫ్లైట్ అందలేదు. పని పూర్తిచేసుకొని ఎయిర్‌పోర్ట్‌కి వచ్చేసరికి ఫ్లైట్ మిస్సయ్యాను. రేపు ఉదయమే బయలుదేరి వచ్చేస్తాను."

అనూరాధ ఉత్సాహం అంతా ఒక్కసారి చప్పబడిపోయింది. వంట ఇంటిలో సామానులన్నీ సర్దేసి పిల్లల రూములోకి వెళ్ళి పడుకుంది. మాధవ్ వచ్చిన మరుసటిరోజు, అతని సూట్ కేస్ సర్ది, బట్టలన్నీ డ్రైవాష్‌కు వేయాలని తీసింది అనూరాధ. చిల్లర డబ్బులూ, ముఖ్యమైన కాగితాలూ పాంటు జేబుల్లో వదిలేస్తూ వుంటాడు మాధవ్! అలవాటు ప్రకారం పాంటు జేబులన్నీ చూసింది అనూరాధ. ఒక పాంటు జేబులోంచి రెండు ఎయిర్ లైన్ బోర్డింగు పాస్‌లు కనిపించాయి. రెండెందుకున్నాయని చూస్తే, రెండూ పక్కపక్క సీట్లు.

ఆ రోజు రాత్రి మాధవ్ నడిగింది, "ఏమిటి? మీపాంటు జేబులో రెండు బోర్డింగు పాస్ స్టబ్స్ ఉన్నాయి, మీతోపాటు మీ ఆఫీసు వాళ్ళెవరైనా వచ్చారా?"

"అవును! ప్రసాద్ ఢిల్లీ ఎప్పుడూ చూడలేదుట. ఎలాగూ నీవు రావటంలేదు కదా అని అతన్ని రమ్మన్నాను."

ప్రసాద్ మాధవ్ ఆఫీసులోనే క్లర్క్‌గా పని చేస్తున్నాడు. చాల మంచివాడు. అప్పుడప్పుడూ రాధా వాళ్ళింటికి కూడా వచ్చి వెడుతూ ఉంటాడు. అప్పటితో ఆ విషయం పూర్తిగా మర్చిపోయింది అనూరాధ.

ఒక వారం రోజుల తరువాత పిల్లలను స్కూలు దగ్గర దింపి, షాపింగ్ కాంప్లెక్స్ దగ్గర ఆగింది. అక్కడ ప్రసాద్ కనిపించాడు. యోగ క్షేమాలు అడగటం అయ్యాక "ఢిల్లీ ట్రిప్ ఎలాఉంది? ఏంవేం చూసావు? ఆగ్రా వెళ్ళావా?" అని అడిగింది.

"ఢిల్లీనా? ఢిల్లీ నేనెప్పుడు వెళ్ళాను, కలలో తప్ప!" అన్నాడు.

అనూరాధ అంతటితో ఆ సంభాషణ ఆపేసి "నేను పొరపడ్డానులే! నీవు కూడా మాధవ్ తో బిజినెస్ మీటింగులకు వెళ్ళావేమో అనుకున్నాను." అన్నది.

"నేనా! నేను బిజినెస్ మీటింగులకు వెళ్ళే ఛాన్సే లేదు!" అన్నాడు

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

# DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- Affordable Quality Dental Care For Entire Family
- Special Courtesy For Patients Without Insurance
- Gentle Care for Sensitive Patients
- Personalized Care for All Ages
- Most Insurance Plans Accepted
- Senior Citizens Discount

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

*Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More*

నవ్వుతూ ప్రసాద్.

అదేమిటీ? ఆయన అలా అబద్ధం చెప్పారేమిటి? మాధవ్ ఎన్నడూ తన దగ్గర ఏదీ దాచలేదు. కుండబద్దలుకొట్టినట్లు నిజం చెప్పటం తప్ప అతను సరదాకు కూడా అబద్ధం చెప్పడు. మాధవ్ చాలా నిక్కచ్చిగా ఉంటాడు. అబద్ధంచెప్పేవాళ్ళంటే, అతనికి చాలా కోపం, అసహ్యం! అలాంటిది ఇంత చిన్న విషయంలో ఎందుకలా అబద్ధం చెప్పాడు?

అనూరాధ మనసంతా చాలా చికాకుగా ఉంది. మాధవ్ ఎప్పుడు ఆఫీసునుంచి వస్తాడా, ఎప్పుడు ఈ విషయం అడుగుదామా అని ఆతురతగా ఎదురు చూస్తోంది. ఇంతలో ఫోన్ రింగయ్యింది. అవతలినుండి "అనూ, నేను అర్జంటుగా మద్రాసు వెళ్ళాల్సిన పని వచ్చింది. ఆఫీసు బోయ్‌ని పంపిస్తాను. రెండు జతల బట్టలు సూట్ కేస్ లో పెట్టి పంపించు. మళ్ళీ రెండురోజుల్లో వచ్చేస్తాను.".

"అంత అర్జెంటు పనేమిటీ? ఇంటికి వచ్చి వెళ్ళటానికి కూడా టయిము లేదా?"

"నేను వచ్చాక అన్నీ వివరంగా చెబుతాను. నీవూ, పిల్లలూ జాగ్రత్త." అని ఫోన్ పెట్టేశాడు మాధవ్!

ఢిల్లీ ట్రిప్ గురించి వివరాలు అడగాలని, ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్న అనూరాధకు మళ్ళీ ఈ అంతరాయంతో నిరుత్సాహం కలిగింది.

ఆ విషయం పూర్తిగా అర్ధమయితే తప్ప మనశ్శాంతి ఉండేట్లు లేదు. ఆలోచించగా, ఆలోచించగా ఒక ఐడియా వచ్చింది. ఆయన ఎయిర్ లైన్ టికెట్స్‌కూ హోటల్ బిల్లులకు క్రెడిట్ కార్డు వాడుతారు. క్రెడిట్ కార్డ్ ఆఫీస్‌కు ఫోన్ చేసి ఆ నెల బిల్లు డిటైల్స్ అడిగింది. అవతలి నుండి ఫోన్ రిసీవ్ చేసుకున్న అమ్మాయి, అనూరాధ ఐడెంటిటీ అంతా తెలుసుకున్న తరువాత, బిల్ ఐటమ్స్ అన్నీ వివరంగా చెప్పింది. ఎయిర్ టికెట్స్ రెండు, హైదరాబాదు నుండి ఢిల్లీకి, మరల ఢిల్లీ నుండి హైదరాబాదుకు కొన్నట్లుగా ఉన్నాయి. ఒకటి మాధవ్ పేరు, రెండు సునీత పేరుతో ఉన్నాయి. తరువాత తాజ్ హోటల్లో ఒక డీలక్స్ రూముకు చార్జెస్ ఉన్నాయి.

'సునీత' మాధవ్ ఆఫీసులో సెక్రటరీగా పని చేస్తోంది. ఆ అమ్మాయి జాబ్‌లో చేరి ఒక సంవత్సరమయింది. ఆ అమ్మాయిని తనతో ఎందుకు తీసుకువెళ్ళాడు? తనతో ప్రసాద్ వచ్చాడని అబద్ధం ఎందుకు చెప్పాడు? సునీతనే తీసుకువెళ్ళానని చెప్పవచ్చుకదా! మనసులోని ఆందోళన మరింత ఎక్కువయింది. ప్రశాంత్ ఏదో కావాలని అడిగితే ఎప్పుడూ లేనిది బాగా విసుక్కున్నది. మాధవ్ మద్రాసు నుండి తిరిగి వచ్చిన రాత్రి, పిల్లలు నిద్రపోయాక, "నేను మీతో కొంచెం మాట్లాడాలి" అన్నది అనూరాధ.

"ఈ వారం రోజులనుండి నేను అనుభవిస్తున్న నరకం మాటలలో చెప్పగలిగేదికాదు. మీరు ఢిల్లీ వెళ్ళినప్పుడు, సునీతను వెంటతీసుకెళ్ళారు కదా! ప్రసాదుని తీసుకువెళ్ళానని అబద్ధం ఎందుకు చెప్పారు? ఒక చిన్న అబద్ధం చెబితేనే అంత కోపం వస్తుందే మీకు, అలాంటిది ఈ విషయంలో ఎందుకలా చెప్పారు?"

"రాధా! నేచెప్పేదంతా విన్న తరువాత మాట్లాడు. సునీతను చూస్తే జాలేస్తుంది. రోజూ ఆ అమ్మాయి ఆఫీసులో చనువుగా నాదగ్గరకు వచ్చి తన కష్టాలన్నీ చెప్పుకునేది. వాళ్ళ నాన్నకు స్ట్రోక్ వచ్చి మంచం మీదే వుంటాడట. వాళ్ళ అమ్మకు కూడా ఎప్పుడూ ఆరోగ్యం బాగుండదట. ఒక అన్న ఉంటే వీళ్ళ సంగతులేమీ పట్టించుకోకుండా భార్యతో వేరే ఉంటాడట. ఈ అమ్మాయి సంపాదన తోనే ఇల్లు గడవాలి. రెండు సంవత్సరాల క్రితం, వాళ్ళ నాన్న ఈ అమ్మాయికి పెళ్ళి చేస్తే, అతను తాగొచ్చి ఈ అమ్మాయిని హింస పెట్టేవాడట. అందుకని తెగతెంపులు చేసుకుని పుట్టింటికి వచ్చేసి ఈ జాబ్‌లో చేరిందట. మళ్ళీ ఎవరినయినా మంచి వ్యక్తినిచూసి పెళ్ళి చేసుకోరాదా అంటే, "నాకు పెళ్ళంటేనే విరక్తి పుట్టింది. ఈ జన్మలో నేనెవరినీ పెళ్ళిచేసుకోను" అన్నది. ఇలా సునీత తన బాధల గురించి చెబుతూ ఉంటే, ఆ అమ్మాయిమీద సానుభూతి, ఎలాగైనా ఆ అమ్మాయికి సహాయం చేయాలనే ఆతురత కలిగాయి. ఆ అమ్మాయిని అలా ఢిల్లీలో సైట్‌సీయింగుకు తీసుకు వెళితే సంతోషిస్తుందని అనుకున్నాను. ఎలాగూ నీవు రానన్నావు కదా! అందుకని సునీతను రమ్మన్నాను. అంతే! ఇంకేమీ జరగలేదు. నన్ను నమ్ము." అన్నాడు.

ఈ సమాధానం అనూరాధకు సంతృప్తికరంగా లేదు. అంత ప్లానుగా ఆ అమ్మాయికి టిక్కెట్టు కొని, రెండు వారాలు ఢిల్లీలో గడిపిన మనిషి, ముఖ్యంగా తనతో నిజం చెప్పకుండా , వెళ్ళిన మనిషి, "ఏమీ జరగలేదు, నన్ను నమ్మ" మంటే తనెలా నమ్మగలదు? మరి తను మాధవ్‌ని నమ్మకుండా ఎలా ఉండగలదు? తమ పెళ్ళైన దగ్గరనుండీ మాధవ్ ఏనాడూ పొరపాటుగా ప్రవర్తించలేదు.

"మీరు చెప్పేది నిజమని ఎలా నమ్మమంటారు? చివరి నిమిషంలో ఎలాగూ నేను రాలేను కదా అని రమ్మని అడిగారు! కానీ అంతకు మునుపే మీరు సునీతను వెంట తీసుకువెళ్ళటానికి ప్లాను చేశారు. ప్లేన్ టికెట్ కొన్నారు! నాతో ఆ విషయం చెప్పలేదు. ఇదంతా ఆ అమ్మాయి మీద సానుభూతితో ఢిల్లీ చూపించటానికే చేశారని ఎలా నమ్మను?"

"రాధా నీవు కోపగించుకోవటంలో తప్పేమీ లేదు! నేను మొదట్లో ఢిల్లీ వెళ్ళేప్పుడు ఆ అమ్మాయిని వెంట తీసుకువెళ్ళటంలో ఉద్దేశ్యం,

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

పొరపాటయినదే! సునీత రోజూ తన కష్టాలన్నీ చెప్పుకుంటూ, కంటతడి పెట్టినప్పుడు చాలా సానుభూతి కలిగింది. ఆ సానుభూతితోపాటు ఒకరకమైన ఆప్యాయత పెరిగింది- ఆ ఫీలింగులన్నిటికీ అర్థం తెలియక, తికమకతో ఆ అమ్మాయితో శారీరక సంబంధం పెట్టుకోవాలనే కోరిక కలిగింది--- కానీ ఢిల్లీ వెళ్ళాక, నామనస్సాక్షి నాకు ఎదురుతిరిగింది. అమాయకంగా తన బాధలు చెప్పుకుంటున్న ఆ అమ్మాయిమీద అడ్వాంటేజి తీసుకోవటం చాలా పొరపాటనిపించింది. ఆ అమ్మాయికూడా 'మీరు చూపించే ఆదరణ చూస్తుంటే, మంచిగా ఉన్నరోజుల్లో మాఅన్నయ్య చూపించిన ఆత్మీయత గుర్తుకు వస్తోంది. మిమ్మల్ని అన్నయ్యా అని పిలవాలనిపిస్తోంది అన్నది - అప్పుడు నాకు అలాంటి పొరపాటు ఆలోచనలు పెంచుకున్నందుకు చాలా సిగ్గువేసింది. అనూ! నన్ను క్షమించు, ఇలాంటి పొరపాటు ఇంకెప్పుడూ జరగదు." అన్నాడు మాధవ్.

"మరి రెండువారాలు కలసి ఉన్నారు! రోజంతా ఎలా గడిపారూ?"

"నేను మీటింగులకు వెళ్ళినప్పుడు ఆ అమ్మాయిని సైట్ సీయింగ్ టూర్స్ పంపాను. రెండు రోజులు ఆగ్రా వెళ్ళి తాజమహల్ అదీ చూసివచ్చింది."

"పోనీ తిరిగి వచ్చిన తరువాతయినా నాతో ఒక మాటయినా చెప్పలేదు. పైగా అడిగితే అబద్ధం చెప్పారు. ఇప్పుడు మీరు చెప్పేది నిజం అని ఎలా నమ్మను? అమృతభాండంలో విషపు చుక్క పడినట్లు ఎంతో మధురంగా ఊహించుకున్న మన జీవితానుబంధం కల్మషమయిపోయింది. పేకముక్కలతో కట్టిన సౌధంలా కుప్పకూలిపోయింది. ఏమీ జరిగినా, జరగకపోయినా మీ కోరికలూ, ఆలోచనలూ మరొకరివైపుకు మళ్ళాయనే నిజం ఒక్కటి చాలు నన్ను చిత్రవధ చేయటానికి. మనం మళ్ళీ మామూలుగా ఏమీజరగనట్లు ఎలా ఉండగలం? వైవాహిక బంధంలో ముఖ్యంగా కావలిసినది ఒకరిమీద ఒకరికి నమ్మకం! ఆ ట్రస్టు పోయిన తరువాత ఇంకేం మిగులుతుంది! మీరు బయటకు వెళ్ళినప్పుడల్లా మీ ఆలోచనలు ఎటు మళ్ళుతున్నాయనే అనుమానం తలెత్తుతూనే ఉంటుంది. మన జీవనరాగంలో అపస్వృతి పలికింది. ఈ లయ తప్పిన రాగాన్ని సరిదిద్దగలిగే శక్తి నాకు లేదు మాధవ్" అన్నది.

"అలా అనకు రాధా! మన పెళ్ళయిన కొత్తరోజులు గుర్తు చేసుకో ఎంత ఆనందంగా గడిపేవాళ్ళం? ఈ బిజినెస్, ఈ రాట్ రేస్ లో పడి అమూల్యమైన కాలాన్ని వృధా చేసుకుంటున్నాము. నన్ను నమ్ము! ఐ విల్ మేక్ ఇట్ అప్ ఫర్ దిస్".

అనూరాధ ఆలోచనలు పదిహేను సంవత్సరాలు వెనక్కు వెళ్ళిపోయాయి. మాధవ్, శేఖర్ అన్నయ్యకు మంచి స్నేహితుడు. తరచూ వాళ్ళింటికి వస్తూ వుండేవాడు. ఒకరోజు "రాధా నీతో ఒంటరిగా మాట్లాడాలి, అలా పార్కు దాకా వెళదామా" అని అడిగాడు. "రాధా! ఈ మధ్య నాకు ఏ పనిమీదా ధ్యాస ఉండటం లేదు. మనసంతా నీవే నిండిపోయావు. రాత్రి నిద్ర పట్టదు! పగలు ఏపనిమీదా ధ్యాస ఉండటం లేదు. నీకు ఇష్టమయితే మీ వాళ్ళతో చెప్పి మనిద్దరం పెళ్ళి చేసుకుందాము." అన్నాడు.

వాళ్ళ దాంపత్య జీవితం స్వర్గ సీమలా జరుగుతోంది. మనసంతా నిండిన మమతలతో ఏ అరమరికలూ లేని అన్యోన్యతతో అందంగా గడిచి పోతోంది వాళ్ళ సంసారం.

"నన్ను నవ్వించి, కవ్వించి, అలరించి, ఆనందింపచేసే ఇల్లాలివి- నీవు లేని జీవితం నేను ఊహించను కూడా లేను రాధా" అనేవాడు మాధవ్! ఒక్క రెండు రోజులు కూడా తను ఎక్కడికీ వెళ్ళటం ఇష్టముండేది కాదు మాధవ్‌కు. "నిత్యం నీవు నా కళ్ళముందే ఉండాలి రాధా! నీవు కనిపించని క్షణం నాకు నరకంగా ఉంటుంది." అనేవాడు.

వాళ్ళ జీవనరాగంలో ఏనాడూ అపస్వృతి పలకలేదు. అంత ప్రేమగా ఉండే మాధవ్ ఇలా ఎలా చేయగలిగాడు? ఇప్పుడు తనేం చేయాలి! ఏమీ జరగలేదనుకొని, జీవితంతో రాజీ పడాలా?

అంత ప్రేమ చూపించిన మాధవ్ ఇలా చేయటానికి కారణం, తను చేసిన పొరపాటేమయినా ఉందా? పిల్లల అవసరాలు చూడటంలో మాధవ్ ఫీలింగ్స్ ను అర్థం చేసుకోకుండా నెగ్లెక్ట్ చేసిందా? ఈ ఆలోచనలతో అనూరాధ మనసులో కలవరం రోజురోజుకూ అధికమవుతోంది. తనిప్పుడేం చేయాలి? మాధవ్ కోసం తను ఏమయినా చేయగలదు! కానీ, కానీ అతని మనసులో తన మీద ప్రేమ లేకపోతే మాత్రం తనిక్కడ ఉండలేదు. ఉండకూడదు కూడా!

"రాధా అంత ముభావంగా ఉండకు. ఏదైనా మాట్లాడు!"

"అంతగా ఆ అమ్మాయి అంటే ఇష్టపడుతూ ఉంటే ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకోండి. ఆ అమ్మాయికి సరైన సహాయం చేసినట్లు ఉంటుంది. నేనూ, పిల్లలూ బయటకు వెళ్ళిపోతాం!" అన్నది.

"రాధా అంత పెద్ద శిక్ష వేయకు. ఆ అమ్మాయంటే జాలి తప్ప మరేమీ లేదు నాకు."

రాధ మనసులో కలవరం తగ్గటానికి చాలా కాలం పడుతోంది. కాలమే వాళ్ళ సమస్యను తీరుస్తుందేమో.

లయ తప్పిన ఆ రాధా మాధవుల జీవనరాగం, మరలా స్వృతి చేయబడుతుందా?

ఈ ప్రశ్న పాఠకులే నిర్ణయించాలి.



# కళ'కు వైకల్యం అడ్డు కాదు...

## వైజాగ్ తానా కార్యక్రమంలో వక్తలు

**తెలుగు వాట తానా చేపట్టిన కళా ఉత్సవాల్లో భాగంగా విశాఖపట్నంలో వికలాంగుల ప్రోత్సాహక ఉత్సవాలు నిర్వహించి వికలాంగులలో కొత్త ఉత్సాహాన్ని తెప్పించిపెట్టిందది. ఈ కార్యక్రమం ఆశించిన విధంగా విజయవంతం కావడమే కాక, అంచనాలకు మించిన ఫలితాలను సాధించగలిగింది. వికలాంగుల కళా నైపుణ్యాన్ని వెలికి తీసి, అంగ వైకల్యం కళాకారులను మరుగుపరచలేదని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం ద్వారా తానా స్పష్టంచేసింది.**

**ఉత్తరాంధ్రలో** ప్రసిద్ధిగాంచిన అందాల నగరమైన విశాఖపట్నం తానా నిర్వహించిన వికలాంగ ఉత్సవాలతో సరికొత్త క్రీడారూపాన్ని సంతరించుకుంది. విశాలమైన వీధులు, అందమైన సముద్ర తీరాలు, ఉత్తర భారత దక్షిణ కూడలిగా పేరొందిన విశాఖలో వికలాంగ కళాకారుల ఉత్సవాలను ఏర్పాటు చేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన తానా కార్యవర్గంను వేడుకలకు హాజరైన ప్రముఖులు, ఇతరులు ప్రశ ంసించడం గమనించవలసిన విషయం. వికలాంగులకోసం నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమాన్ని పోర్టు ట్రస్ట్ స్టేడియం, కళావాణి ఆడిటో రియంలో నిర్వహించింది. వికలాంగ కళాకారుల ప్రతిభా ప్రోత్సాహక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకోవడం విశేషం.



విశాఖపట్నంలో తానా నిర్వహించిన వికలాంగ కళాకారుల ప్రతిభా ప్రోత్సాహక కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఎర్రంనాయుడు, తానా అధ్యక్షుడు బండ్ల హనుమయ్య, కార్యదర్శి జయరామ్ కోమటి తదితరులు

డిసెంబర్ 27వ తేదీ ఉదయం పదిగంటలకు వికలాంగ క్రీడాకారులకు ఆటల పోటీలను నిర్వహించారు. తానా అధ్యక్షుడు బండ్ల హనుమయ్య ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో వెయ్యిమందికిపైగా వికలాంగ బాల,బాలికలు పాల్గొన్నారు. వికలాంగ క్రీడాకారులు తమకు అందించిన క్యాప్‌లు ధరించి ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొనడం విశేషం. రన్నింగ్, స్కిప్పింగ్, లెమన్ - స్పూన్, వీల్ చైర్ డ్రైవింగ్ ఆటలలో పోటీలు నిర్వహించి, బహుమతులతో సత్కరించి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో తానా నాయకులు గొర్రెపాటి నవనీత కృష్ణ, సతీష్ చిలుకూరి తదితరులు పాల్గొన్నారు. నేషనల్ వాలీబాల్ ఫెడరేషన్ వైస్-ప్రెసిడెంట్ కోదండరామయ్య ఈ ఆటలపోటీలను నిర్వహించారు.



సాయంత్రం 3.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దాదాపు నాలుగు గంటలపాటు ఈ కార్యక్రమాలు నిర్విరామంగా జరిగాయి. అంగవైకల్యం కలవారు, అంధులు, మూగ, చెవిటివారు, మానసిక వికలాంగులు పాల్గొన్న ఈ కళా ప్రదర్శనలలో సంగీత నృత్యనాటిక, డ్యాన్స్, గానం, ప్రత్యేక ప్రదర్శనలను వికలాంగులు ప్రదర్శించారు. కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళ ం, హైదరాబాద్ మొదలైన జిల్లాల నుంచి దాదాపు 130 మంది వికలాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శివవిజయం, దశావతారం లాంటి సంగీత నృత్య నాటికలు, కూచిపూడి నృత్యాలు, మ్యాజిక్, మిమిక్రీ, ప్రవచనాలు, వాయిద్య సంగీతాలు మొదలైనవి ప్రదర్శించారు. చేతులు లేని అమ్మాయి, తన కాళ్లతో కరెన్సీ నోట్లు లెక్కించటం, సూదిలో దారం గుచ్చటం, అల్లికలు చేయడం ప్రదర్శించారు. కోట్ల సంవత్సరాలను లెక్కించగల క్యాలెండర్, ఒక అంగవైకల్యం ఉన్న యువకుడు దీనిని ప్రదర్శించడం విశేషం. ఈ ప్రదర్శనలు చూడటానికి వచ్చిన ప్రేక్షకులతో హాలంతా నిండిపోయింది. వారంతా చప్పట్లతో కళాకారులను ప్రోత్సహించడం మరీ విశేషం. వికలాంగులైన ఉండి, సకలాంగుల కన్నా మెరుగైన ప్రదర్శన లిచ్చారని ప్రదర్శనను చూసిన వారంతా వ్యాఖ్యానించడం గమనార్హం. రంగస్థల అలంకరణ, సౌండ్, లైటింగ్ కూడా కళాకారులకు మానసికో ల్లాసాన్ని కలిగించేలా ఉందింది. రాత్రి 7.30 గంటలకు సభాకార్యక్రమం ప్రారంభమైంది. పార్ల మెంట్ సభ్యుడు కింజారపు ఎర్రంనాయుడు ముఖ్య అతిధిగా కార్యక్రమానికి విచ్చేశారు. వుడా చైర్మన్ మల్లాది విష్ణు, శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎ.వి.ఎస్, ఆర్.పి. పట్నాయక్ , శివారెడ్డి, తానా అధ్యక్షుడు బండ్ల హనుమయ్య తదితరులు పాల్గొన్నారు. తానా కల్చరల్ కో చైర్ దాము గేదెల కార్యక్రమ రిపోర్టును సమర్పించారు. వికలాంగులను ప్రోత్సహించేందుకు వీలుగా ఇలాంటి పోటీలను నిర్వహించినందుకు తానాను అందరూ అభినందించడం విశేషం. తానా నాయకులు కూడా ఇలాంటి కార్యక్రమ నిర్వహణ పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా పోటీలో పాల్గొన్న వికలాంగుల ఆత్మస్థయిర్యం చూసి తానా నాయకులు ఆచ్చెరువుతో వారిని అభినందించడమే కాకుండా ప్రోత్సహించడం విశేషం. చివరగా రాము గెదెల వోట్ ఆఫ్ థాంక్స్ చెప్పారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లకు, కళాకారులకు, ఇతరులకు బహుచుతులను అందజేశారు.

కాగా వికలాంగుల కార్యక్రమ నిర్వహణకు ధాత్రి కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ ఎస్. వెంకటేశ్వరరెడ్డి, మేనెజింగ్ డైరెక్టర్ మంజునాథరెడ్డి, ఆర్థిక సహాయం అందించారు. ప్రదర్శనలకు సౌమిత్రి యార్లగడ్డ సహకారం అందించారు. ఎక్సోటెక్ ఈవెంట్స్ కె.కె. రాజా ఈవెంట్‌ను నిర్వహించారు.












*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# తెలుగు నేర్పుదాం రండి

- కాశీనాధుని రాధ

ఆవేళ శనివారం సాయంత్రం బోలెడన్ని కార్లు ఒక దాని వెనుక ఒకటి "సౌత్ జెర్సీ" లో ఒక "హైస్కూల్" ప్రాంగణంలో కి వస్తున్నాయి. ఆరోజు తెలుగు కళా సమితి దీపావళి ప్రోగ్రామ్ జరుగుతోంది. కారు తాళాలని జేబులో పెట్టుకుంటూ మగవాళ్ళు, చీరలనీ జుత్తులనీ సవరించుకుంటూ ఆడవాళ్ళు, పరుగులెడుతున్న పిల్లలని మందలిస్తూ, స్ట్రోలర్ల లోకి పిల్లలని కూర్చోబెడుతున్న తల్లులు వగైరాలతో మహా సందడిగా వుంది.

క్రమేపీ ఒక్కొక్కరూ ఆడిటోరియం ముందు చేరుకుని రెజిస్ట్రేషన్ చేసుకోవడం మొదలెట్టారు. "ఏవండీ లక్ష్మిగారు! బావున్నారా?" అంటూ పలకరించింది రమణి. "ఆ బాగానే వున్నాం మీరెలా వున్నారు?" రమణి "బావున్నాం" అంటూ "ఏవండీ రవిగాడు పరిగెడుతున్నాడు కాస్త పట్టుకోండి" అని భర్తకి పురమాయించి. "మీ పిల్లలు గాని వచ్చారా?" అంది లక్ష్మితో. "లేదండీ చిన్నవాళ్ళుగా వున్నప్పుడు వచ్చేవాళ్ళుగాని ఇప్పుడు రావంటున్నారు. మళ్ళీ మాట్లాడదాం" అంటూ ముందుకి కదిలింది లక్ష్మి. ఆడిటోరియమ్ లోకి వెళ్తున్న లక్ష్మి మనసులో చిరాకో, గిల్టీ ఫీలింగో, చేతకానితనమో తెలియదుగాని ఒక రకంగా అనిపించింది. పిల్లలని రండర్రా అంటే మాకు బోర్ కొడుతుంది అని అంటారు. ఇది లక్ష్మి ఒక్కత్తి సమస్యా, చికాకూ కాదు మనదందరిదీనూ.

పదివేల మైళ్ళ దూరం వచ్చి దేశం కాని దేశంలో స్థిరపడ్డాం. పిల్లలని కని పెంచాం. మన సంప్రదాయం సంస్కృతి అనుకుంటూ తెలుగు ప్రోగ్రాలకీ, గుళ్ళూ గోపురాలకి వెళ్ళడం సాధ్యమైనంత వరకు చేస్తూవున్నాం. మన పిల్లలని భరతనాట్యాలకీ వీణలు వాయించడాలకీ, కర్ణాటకసంగీతం క్లాసులకీ పంపాం. కొంత ఎదగగానే మన పిల్లలు మనతో బాటు ఈకార్యక్రమాలకి రావటం లేదంటే ...దానికి కారణం "టీనేజ్ యిష్యూ" అని తేలిగ్గా కొట్టి పారెయ్యొచ్చు. కాని వాళ్ళకి వీటిని విని, చూసి ఆనందించేంత భాషా పరిజ్ఞానం లేకపోవటం అన్నది అంత తేలిగ్గా కొట్టి పారెయ్యాల్సిన కారణం కాదు మరి.

చాలా ఇళ్ళలో పిల్లలు చిన్నవాళ్ళుగా వున్నప్పుడు తెలుగు మాట్లాడుతారు. ప్రీస్కూలు మొదలెట్టగానే మాట్లాడటం మానేస్తారు. అక్కడ నుంచి కొంతమంది తల్లిదండ్రులు తెలుగు స్కూళ్ళ కోసం వెదుకుతారు.

చాలా మంది పిల్లలని అందులో చేరిస్తే తమ బాధ్యత తాము నిర్వర్తించినట్టే అనుకుంటారు. అదే నిజమైతే మనకిక సమస్యే లేదు. అసలు భాష అంటే ఏమిటో అది ఎలా నేర్చుకుంటారో చూద్దాం.... భాష రావటాన్ని కొన్ని భాగాలుగా చెయ్యొచ్చు.

1. మన భాష విన్నప్పుడు అర్థం కావటం. ఎవరైనా అడిగిన ప్రశ్నకి జవాబు చెప్పగలగడం.

2. కొంతవరకు చిన్న సంభాషణలు చేయడం.

3. వచ్చిన భాషని సహజంగా (యాక్సెంట్) లేకుండా మాట్లాడ గలగడం.

4. కథలు చెబితే అర్థం చేసుకోగలగటం.

5. తెలుగు పాటలు, సినిమాలు కొంత అర్థం చేసుకోగలగటం.

పైన చెప్పినవి బేసిక్ లాన్గ్వేజ్ స్కిల్స్. ఇంతవరకు బండి లాగించగలిగితే మిమ్మల్ని మీరు గట్టిగా కంగ్రాట్యులేట్ చేసుకోండి. మొదటి మూడు స్టెప్పులూ కూడా తక్కువ ఎచివ్మెంటేం కాదు. సంభాషణే భాషకి జీవం. మాట్లాడటం రావటమే భాషనేర్చు కోవడంలో అతి ముఖ్యమైన భాగం. ఇంక కొంత పైస్థాయి కి వెళితే...

1. తెలుగు అక్షరాలు, గుణింతాలు, వత్తులు మొదలైనవి నేర్చుకోవడం.

2. చిన్న చిన్న కథలని చదవగలగటం.

3. రెండు మూడు మాటలున్న వాక్యాలని వ్రాయగలగడం.

ఇవన్నీ వస్తే మన పిల్లలు తెలుగులో పండితులయ్యారన్నంతగా గర్వపడాలి.

మళ్ళీ తిరిగి అసలు కథకి వద్దాం. మన పిల్లలకి తెలుగు ఎలా నేర్పుదాం? అన్న దానికి.

ఈవిషయం గురించి తెలుసుకోవడానికి ముందు రెండు సంగతుల గురించి చెప్పుకోక తప్పదు. ఏది చెయ్యాలో తెలుసుకునే ముందు ఏది (ఏపొరపాటు) చేస్తున్నామో తెలుసుకోవడం ఇంకా ముఖ్యం.

1. పిల్లలకి తెలుగు నేర్పే మంత్రదండం ఎవరి దగ్గరో/ఎక్కడో వుంది, దాన్నికనుక్కోవడం మనకి సాధ్యపడటంలేదనుకోవటం.

2. మన పిల్లలు మనలని మనలని అనుకరించాలంటే మనం వాళ్ళకి ఉదాహరణగా నిలబడాలన్న విషయాన్ని నిర్లక్ష్యం చెయ్యడం.

ఇవి మనం చేస్తున్న పనులు. ఇవి ఎవరూ "ఇన్‌టెన్షనల్ "గా చెయ్యటంలేదు. మనకి తెలియకుండానే జరుగుతున్నాయి. కనుక మనం చెయ్యాల్సిందల్లా ఆగి మనకేసి మనమే పరకాయించి చూసుకోవటం. మన పిల్లలు పుట్టిన దగ్గరనుంచి వాళ్ళకి సాధ్యమైనన్ని సదవకాశాలు కల్పించి వాళ్ళు సకలవిద్యాపారంగతులు కావాలనే ఆశతో రకరకాల "యాక్టివిటీస్"లో పెడుతున్నాము. అయితే ఈ లిష్టులో తెలుగు నేర్పడం అన్నది ఎన్నేదో ఎప్పుడైనా చూసుకున్నామా? అన్నది

ప్రశ్న. ఈ లిష్టు ఎలా రాసుకుంటారో అది మీ ఇష్టం. ఏది ముందు ఏది వెనక పెట్టుకున్నా తప్పొప్పులు లేవు. కానీ లైనులో చివరనిలబడి హాలులో మంచి సీట్లో కూర్చుని సినిమా చూడాలను కోవడం పేరాశ కదా?

మీ పిల్లలు తెలుగు నేర్చుకోవడం మీకెంత ముఖ్యం అన్నది మిమ్మల్ని మీరే అడగాల్సిన ప్రశ్న. దీనికి జవాబు కూడా మీకు మీరే చెప్పుకోవాల్సిందే మరి. ఈ పునాది రాయి వేసేక తక్కిన పని మొదలెట్టచ్చు. మీరు రెడీ అయితే నేను కూడా రెడీయే. హమ్మయ్య నిర్ణయించేసుకున్నారు కదా సరే పదండి మరో అడుగు ముందుకి వేద్దాం.

ఇంతకు ముందు చెప్పిన మొదటి పాయింటులో చెప్పిన మంత్రదండం "నాట ఎ బాడ్ ఐడియా" "లెట్ అస్ సీ హౌవ్ ఉయ్ కెన్ గెట్ హోల్డ్ ఆఫ్ దట్" పూర్వం కథల్లో మాంత్రికుడికి కూడా మంత్ర దండం ఏళ్ళ తరబడి తపస్సో, ఉపాసనో చేస్తే వచ్చింది. మనం కూడా అల్లాటి దేదో చేద్దామంటే... మనం ఆధునిక యుగంలో... అందులోనూ అమెరికాలో ఉన్నామాయె "బిజీ లైఫ్" ... ఇకపోతే మనం చెయ్యగలదీ చెయ్యాల్సిందీ ఏమిటయ్యా అంటే కష్టపడి కుస్తీ పట్టటమే. అరె! ఇంకా కూర్చునే ఉన్నారా? లేవండి మరి. నడుం కట్టుకు సిద్ధపడదాం ......

1. మీభాష అంటే మీకు ఆదరం, గౌరవం, అభిమానం అన్న సందేశం మీచేతల ద్వారా పిల్లలకి తెలియ జెయ్యండి. పుట్టిన క్షణం నుండి "సూపర్ డిటెక్టివ్" ల్లాగా మీ పిల్లలు మిమ్మల్ని "పవర్ ఫుల్ మాగ్ని ఫైయింగ్ లెన్స్" తో చూస్తున్నారన్న మాట మర్చి పోకండి. మీస్నేహితులతో తెలుగులో మట్లాడటం, తెలుగుపాటలు వినడం, ఇండియాకి తెలుగులో ఉత్తరాలు వ్రాయడంలాంటివి చెయ్యండి. చిన్నప్పుడు విన్న దేశభక్తిగీతాలో, సినిమాపాటలో, వేమన పద్యాలో, సుమతీశతకంలో పద్యాలో పాడండి మీకొచ్చినట్టే...... సామెతలు వాడండి, వాటికి అర్థం పిల్లలకి చెప్పండి. తిండిపదార్థాల పేర్లు, చుట్టరికాలు, వస్తువుల పేర్లు తెలుగులో చెప్పండి. ఎప్పుడూ దీన్ని తెలుగులో ఏమంటారో తెలుసా? అని మొదలెట్టండి. మీకంటే గురువులు, మీఇంటిని మించిన తెలుగు స్కూలు ముల్లోకాలలో గాలించినా లేవు. నేను చూసొచ్చా నామాట నమ్మండి.

2. తెలుగు స్కూలొకటి వెదికి దాన్లో మన పిల్లలని చేర్చడం మంచి పనే. కాని తెలుగు స్కూలు మనం ఇంటిదగ్గర చెప్పుకునే దానికి "సప్లిమెంటే" అవుతుంది గాని "రిప్లేస్‌మెంట్" కాలేదు.

3. మీపిల్లలకి ఇంగ్లీషు మీరు నేర్పకపోతే వెనకబడతారనే భ్రమ వదిలెయ్యండి. దానికి స్కూళ్ళు ఉన్నాయి. దానికోసం మనం పన్నులుకడుతున్నాం.

4. మాటలు రాని పసిపిల్లలు మన మాటలని వింటూ క్రమేపీ అనుకరిస్తారు. వాళ్ళకి మాటలు రాకముందే పాడండి, చదవండి, కథలు చెప్పండి, జోకులు జోకండి, పిల్లిమొగ్గలు వెయ్యండి..... మనకి మంత్రదండంలేదుగా... ఎలాగో "కాంపెన్ సేట్" చెయ్యాలి మరి.

5. కొంచం ఎదిగేక అసలు కష్టాలు మొదలవుతాయి. బయటి వాతావరణం ప్రభావం ఎక్కువవుతుంది. అంటే మీపని రెట్టింపవు వుతుంది.. మీ పిల్లలని మభ్యపెట్టండి, లంచాలు పెట్టండి, బతిమాలండి, ఏది పనిచేస్తుందో అది. ద్రవ పదార్థం లాంటి వాళ్ళని "జిప్ లాక్ బాగ్స్"లో పెట్టి ఊపిరాడకుండా చెయ్యకండి, చక్కటి కంటైనర్లో పోసి ఒక ఆకారాన్ని కల్పించండి. మనం ఏది చెబుతున్నాము అన్న దానికంటే ఎలా చెబుతున్నాము అన్నది ముఖ్యం. ఈ నాటి మన చేతలు ముందు రోజుల్లో మన పిల్లలకి చక్కటి జ్ఞాపకాలవుతాయి.

రేపు మీ అమ్మాయి తన పిల్లలతో కలిసి "కుక్కీస్" తయారు చేస్తూ నా చిన్నప్పుడు అమ్మమ్మ ఏం చేసేదో తెలుసా ఈ వస్తువులన్నిటినీ తెలుగులో ఏవంటారో నాచేత చెప్పించేది... అంటూ మిమ్మల్ని గుర్తుచేసుకుంటుందేమో....

మీ అబ్బాయి వాళ్ళబ్బాయికి "బేస్ బాల్" నేర్పుతూ తాతా వాళ్ళు చిన్నప్పుడు చిల్లాగోటి అని గేమ్ ఆడేవారట అంటూ మీరు తెలుగులో చెప్పిన పదాలని మననం చేసుకుంటూ చెప్తే ... నేను అది "షో అన్డ్ టెల్"కి తీసుకెళ్ళొచ్చా అని మీ మనుమడు అడిగే "పాసిబిలిటీ" ఉందని నా నమ్మకం.

మనం చెయ్యాలనుకున్న ఈపని అంత సులువైనదేం కాదు. నేలమీద విత్తనం విసిరితే దానంతట అదే మొలిచి పూలు పూసే లాంటిది కాదు. సుకుమారమైన "ఇన్డోర్ ప్లాంట్ " లాంటిది. ఏ కాలంలో ఎక్కడ పెడితే వాడిపోకుండా వుంటుందో, ఎన్ని నీళ్ళు పొయ్యాలో, ఏరకం ఎరువుని వెయ్యాలో తెలుసుకుని అతి జాగ్రత్తగా చూసుకోవాలి.

ఇక మన కష్టం అంతా ఫలించి మన పిల్లలకి తెలుగు

వస్తుందా అంటే దానికి జవాబు కాలమే చెప్పాలి. మనకి అర్థం కానివి వివరించలేనివి "రాతో, గీతో" అనుకోవటం మనకి అలవాటే కదా అందుకని "కోట్" చేస్తున్నాను. కృష్ణ పరమాత్ముడు సెలవిచ్చాడుగా మరి "నీకర్మేదో నువ్వు చెయ్యవయ్యా ఫలితం నాకొదిలేసెయ్యి" అని. కనుక ముందు మనం చెయ్యాల్సింది మనం మొదలెట్టి చేద్దాం. ఇక వుంటానూ మరి. "గుడ్ లక్ టు అజ్ ".

# This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

## SERVICES

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA
Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054


APURVA MALLAMPATI
AGE- 15 YRS



NATASHA
AGE- 8 YRS



Happy Sankranti

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

CONVENIENT HOURS DAILY
MONDAY - FRIDAY : 9 TO 6 PM
WE PARTICIPATE IN ALL PLANS
Web: WWW.mydoctor.com/vasireddi
SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

# నే పుట్టిన దేశాన్ని ఎవరో హైజాక్ చేశారు

పుట్టిన పుణ్యభూమి
అందించిన చదువులకు
మించిన విద్యల కోసరమే,
స్వాతంత్ర్యం వచ్చిన క్రొత్తల్లో
దూర దూర దేశాలకు
భయం భయంగా
తరలిపోయాం .
తిరిగిన దేశాల్లో
పడ్డ కష్టాలు మాకే తెలుసు .
పరిస్థితుల బలం వల్ల
అక్కడే స్థిరపడిపోయి
పుట్టిన దేశానికి
వారధి కట్టాం –
వచ్చే తరాల వారు
సులువుగా రావడానికని .
పయనీర్స్ం మేమే .

పోస్ట్ ఇండిపెండెంట్ ఈరా లో
భారతదేశం పురోగమిస్తుంది వేగంగా
ధర్మపాలన సాగుతుంది
రామరాజ్యంగా మారుతుందని
భ్రమించిన నేను,
తిరిగి వచ్చేసరికి
దేశం
రూపురేఖలు మార్చుకున్నది –
పరాయిదేశం అయిపోయింది .
ఏనాడో ఉన్న పాత యూరప్ ఖండంగా
ప్రత్యక్షమైంది నా కండ్లకు .
నే పుట్టిన దేశాన్ని
ఎవరో హైజాక్ చేశారు .

ఈ నాటి భారతదేశం
చిన్ని, చిన్ని నేతల చేతుల్లో
ముక్కలు ముక్కలుగా
బుల్లి బుల్లి రాష్ట్రాలుగా
పునర్జన్మ ఎత్తింది .
ఏ రాష్ట్రానికా రాష్ట్రం
తన చుట్టూ తానే
లక్ష్మణ రేఖలు గీసికొని
భాషల జైల్లలో
బందీ అయింది .
ఇండియన్‌గా వెళ్ళి
ప్రపంచ పౌరునిగా
తిరిగివస్తే
నువ్వు తెలుగువాడివా
అస్సామీవా, గుజరాతీవా అంటూ
నన్నే పరాయివాణ్ణి చేసి
నిలదీసి అడిగితే ఏం చెప్పను?
భాషల అడవిలో
దారి తప్పిన రీజనలిస్టునా?
బిసినా? యస్‌సినా? దళితుణ్ణా ?
నిద్రమైకంలో ఉన్న నన్ను
లేపండి –
నేను ఇండియన్‌ని .

ఈ వింతైన దేశంలో
ఎన్నో విచిత్రాలు .
ఒక కులపు వర్గాన్ని
ఏనాడో అన్యాయాలు చేసిందని
దాన్ని నాశనం చేసేందుకు పుట్టిన
ఓ నల్లరంగు పార్టీ
చిలవలు పలువలుగా
స్వైరవిహారం చేస్తున్నది .
ఆలోచించడమే చేతకాని మరోనేత
తాను కాకపోతే
బెంగపడనవసరం లేదని
భార్యనే ముఖ్యమంత్రిగా చేసి
రాష్ట్రాన్ని పాలించడం
మామూలు విషయంగా ఉంది అందరికి
.
ఏమీ క్రొత్త కాదునుకుంటాను ఈ దేశంలో .
పార్టీ నేతలు
ఎంచి పంచిన రంగు బటల్లో
గుంపు, ముఠా, మూకలుగా మారిన
జనాన్ని చూస్తుంటే
భయమేస్తున్నది .
"నా రాష్ట్రంలో ఉండేది నా భాషవాళ్ళే
మిగిలిన వారిని తన్ని తగిలేయండి"
అన్నాడొక
రుద్రాక్ష మాలాలంకార సేనా నాయకుడు
అడవుల్లో దాక్కొని
మీసాలు మెలవేస్తూ
తానో రాబిన్‌హుడ్ అని భ్రమించి
సంవత్సరాల తరబడి
పట్టుబడని ఈ వీరుడికి,
ఎన్నో సంవత్సరాలుగా
ప్రభుత్వమే బందీ అయింది .
ప్రజల కోసరమే పుట్టిన మరోనేత
చెప్పే నీతులు – తిట్టే తిట్లు,
ఒన్ మాన్ షో లీడరుగా
టి.వి లో ప్రభుత్వాన్ని నడిపేతీరు
జ్ఞప్తికి తెస్తున్నది – ముస్సోలిని నియంతను .
భయపడిన రైలుబండ్లు
టైముకు నడిచాయట
ఇటలీలో ఆనాడు.
అది ఆయన లెగసీ .

ఈనాడు
చేయి చాచి ప్రమాణాలు చేసే
పార్టీ మెంబర్లను చూస్తుంటే ,
స్వస్తిక్ మార్క్ సింబల్స్‌తో
ఆనాడు
మిలిటరీ బట్టల్లో తీసికొంటున్న
హై హిట్లర్ అన్న ప్రమాణాలు
గుర్తుకు వస్తున్నాయి .
ఈ ప్రమాణాలే
యూరప్‌లో
కోట్లానుకోట్ల మంది గుండెల్లో
నిప్పంటించిన సంగతి
ప్రపంచానికి తెలిసిందేగా!
అందుకే భయంగా ఉంది
గుండె దడదడలాడుతుంది అందరికి .
రాజకీయ మూకల రంగుల బట్టల్లో
మతం పూసిన సింబల్స్ ముఖాల గుంపుల్లో
సన్యాసులెవరో సైనికులెవరో
ఎలా తెలుస్తుంది?
అందరిలో తొంగిచూచేదొక్కటే
మిలిటరి మైన్డ్ .

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

చరిత్రలో
రక్తంతో లిఖించబడ్డ యూరప్‌లో
క్రీస్టియన్ క్రాస్‌లతో
నింపిన జండాలతో
క్రూసేడ్స్ జరిపిన
మతోన్మాదక సైనిక దళాలకు -
అగ్నిని క్రక్కే
త్రిశూలపు మొనల ఆయుధాలతో
హిందూ మతాన్ని
రక్షించేందుకని
భారత దేశంలో
ఓ రాష్ట్రంలో
జరిగిన అమానుష ఘోరాలకు
తేడా ఏముందని?
రెండూ ఒకటేగా!
దేవుళ్ళను పూజించాలనుకునే వాళ్ళు
మత కవచాలు
తొడుక్కోనవసరంలేదు,
కవచాలున్నాయని
యుద్ధాలకు దిగనక్కర్లేదు .

ప్రతి మసీదు క్రింద
రామాలయం చూచే
భక్త పరాతయణులన్నా
సొంత దేశాన్నే అమ్ముకునే
దగాకోరు దేశభక్తులన్నా
భయమేస్తున్నది -
ఒణుకొస్తున్నది .

ఏదీ అంత విశేషం కాని దేశంలో
రాజకీయాలకు లంచం ప్రాణమని
గాఢంగా నమ్ముతున్న నాయకులే
వీరులు, శూరులు, ధీరులు.
అర్ధ నగ్న యాక్టర్లు చేసే
గజ్జెల గుల్లపు దాన్సులు చూస్తూ
సినిమా మత్తుమందుకు అలవాటు పడి
ఆనందంలో మునిగిన మీదేనా ఈ దేశం?
నే పుట్టిన దేశాన్ని
హైజాక్ చేసింది మీరేనా??

-- పద్మశ్రీ డా. యస్. వి. రామారావు, Chicago



Maa, sorry I needed a break during Pashimottaasana,
but I promise I won't take break for this Savaasana!

**This page is sponsored by**

**COSMIC Stone & Tile Outlet**

Warehouse Outlet – Factory Direct to You
Open Saturday 10 AM – 2 PM
475 Jersey Ave
New Brunswick, NJ 08901
Phone: 732-828-0100
Fax: 732-828-6162
E-mail: sales@stoneandtileoutlet.com
www.stoneandtileoutlet.com

Your one-stop shop for all of your floor & wall needs at warehouse outlet prices.
Granite – Marble – Porcelain – Slate – Ceramic – Onyx – Travertine – Tumbled Stones – Jerusalem Gold
Large inventory of slabs and tiles - 50,000 sq. ft. warehouse - 2000 sq. ft. showroom – hundreds of colors and styles

## ఉయ్యాల పండుగ

యేలూరిపాటి ఆంజనేయశర్మ

"జో అచ్యుతానంద జో జో ముకుందా
లాలి పరమానంద రామ గోవిందా, జో జో"

అంటూ పాడుతూ ఉయ్యాల ఊపుతూ బిడ్డను హాయిగా నిద్ర పుచ్చటం ప్రతీ తెలుగింటి తల్లికి అలవాటే. ఆమెకు సంగీతం రాకపోవచ్చు. గాత్రమాధుర్యం లేకపోవచ్చు. కానీ, ఆ బిడ్డకు తల్లిగొంతే కోకిల స్వరం. ఆ గానమే గాంధర్వగానం. కడుపులో ఎదుగుతున్నప్పటినుండీ ఆ గొంతే ఎరుక మరి!! పాట పాడుతూ జో కొడుతూ పడుకోపెట్టడం పాశ్చాత్య దేశాల్లోని తల్లికీ అలవాటే.

ఉయ్యాల పాట సరే. ఉయ్యాలలో పడుకోబెట్టడం ఎప్పుడు ప్రారంభించాలి?. బాలునికి 12వ రోజు లేదా 16, 22, 32 రోజుల్లో డోలారహణం చేయించాలని 'బృహత్ పారిజాతం' అనే గ్రంథంలో బృహస్పతి చెప్పాడు. ఇష్టమైన మంచిరోజున చంద్రబలం-తారాబలం బాగున్నప్పుడు మృదువైన (మెత్తగా, వెచ్చగా నిద్రించటానికి) ధ్రువములైన (స్థిరంగా, కలత నిద్ర లేకుండా ఉండటానికి) వేగవంతములైన (ఊయల కదలికలకు-బిడ్డ ఎదుగుదలకు కావచ్చు) నక్షత్రాల్లో (హస్తాత్రయం, రేవతీవంటి నక్షత్రాలు జ్యోతిర్వేత్తలకు తెలుస్తాయి) తల్లిగానీ, కుటుంబానికి చెందిన స్త్రీలెవరైనగానీ, యోగశాయి అయిన విష్ణువుని స్మరిస్తూ (పాటలో "తొలుత బ్రహ్మండమ్ము తొట్టెగావించి, నాలుగు వేదాలు గొలుసులమరించి, బలువైన ఫణిరాజు పాన్పునమరించి. . . . " అంటూ ఉన్న చరణాల్లో యోగనిద్రలోనున్న విష్ణువునేకదా స్మరించేది) తూర్పుగా తలపెట్టి శిశువును ఉయ్యాలలో పడుకోపెట్టాలి అని భవిష్యపురాణంలో ఉంది.

"మంచి నక్షత్రాల్లో (కొన్ని నక్షత్రాలను సూచిస్తూ) రాజకుమారుణ్ణి ఐనప్పటికీ ఉయ్యాలలో పడుకోబెడితే సుఖిస్తాడు" అని జ్యోతిన్నిబంధం అనే గ్రంథంలో వ్రాయబడింది. 12వ రోజున మగపిల్లవాణ్ణి, 13వ రోజున ఆడపిల్లను ఉయ్యాలలో పడుకోబెట్టాలని, ఈ విషయంలో నక్షత్రవిచారణ కూడ చేయనక్కరలేదని కూడా అందులో ఉంది.

అయితే 21వ రోజు లోకాచారంగా ఉంది. మంచి సమయంలో ఇంటి ఆచారాన్నిబట్టి కులదేవతల్ని ఇలవేల్పులను పూజించి, అలంకరించబడిన శిశువును పసుపుతో అలంకరించిన ఉయ్యాలలో (పసుపు క్రిమి సంహారిణి అని అందరుకూ తెలుసు. అంటే రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే శిశువుకు బాక్టీరియా సోకకుండా, అంటువ్యాధులు రాకుండా అన్నమాట) తల్లి మొదలగు సౌభాగ్యవంతులైన స్త్రీలు గీత వాద్యాది ఘోషలతో పడుకోబెట్టాలి.

అసలు ఉయ్యాల ఎందుకు? అన్న ప్రశ్నకు "కడుపులోని శిశువు ఊపిరి పోసుకున్నప్పటినుండీ, బయటపడేవరకు తన ప్రతీ కదలికకు, తల్లి కదలిక కారణమౌతుంది. ఆమె కదలికలవల్ల ఏర్పడే లయబద్ధమైన కదలికలతో హాయిగా నిద్రించే (యోగ నిద్ర వలే) శిశువు, పుట్టాక కూడా ఇంచుమించు అలాటి కదలికలను కనీసం కొంతకాలం కోరుకుంటాడు. ఆ ఎర్పాటు కోసమే ఉయ్యాల అని అనుభవుజ్ఞుల మాట. ఇది నిజమా? అని నిర్ధారించవలసిన పని పరిశోధకులది.

భారతదేశంలో పొలంపనికెళ్ళే తల్లి కూడా, ఏ చెట్టు కొమ్మకో చీర కట్టి తాత్కాలికంగా ఉయ్యాల ఏర్పాటు చేసి బిడ్డను పడుకోబెట్టి, తనపని తాను చేసుకొంటూ పోవటం దగ్గర్నుండీ, అమెరికాలో హాస్పిటల్లో క్రెడిల్స్ వరకూ ఏ దేశమైన, ఏ భాషైనా, ఏ పేరున్నా ఉయ్యాల మాత్రం ఉంది.

ఈ పండుగలో ఇంకా, శిశువుకు అలంకరణలో భాగంగా పెట్టే నల్లబొట్టు (అక్కులు/అగులు) దృష్టిదోషం (దిష్టి) నివారించటానికి, మాడున పసుపు రక్షణకు, కాలిమువ్వలు/గజ్జెలు లయబద్ధమైన శబ్దాలకు, పైన కట్టే బొమ్మలు బోసినవ్వుల మురిపాలకు. అమ్మలక్కల అచ్చట్లు ముచ్చట్లు ప్రత్యేకతనాపాదించే ప్రశంసలు. ముత్తైదువుల దీవెనలు, హారతులు అభివృద్ధికారకాలు. బుల్లిబుల్లి బహుమతులు తుష్టికి, పుష్టికి పోషకాలు. వెరసి ఎన్నెన్నో వేడుకల ముచ్చట ఈ ఉయ్యాల పండుగ.

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

*************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

*************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

**Telugu Fine Arts Society**
**Hindu Temple and Cultural Society of USA**
**Telugu Cultural Center**
**Carnatic Music Association of North America**
**Cordially Invite You to Celebrate**

# *Sangeetha Murthythraya Celebrations (Trimurthy Day)*



## Saturday March 24, 2007

at Sri Venkateswara Temple and Community Center
780 Old Farm Road, Bridgewater, NJ 08807

08:30 a.m. to 09:00 a.m. - Pooja

09:00 a.m. to 09:45 a.m. - Singing of Trinity compositions

10:00 a.m. to 04:00 p.m. - Performance of Individual Groups

Poster Competition; Lunch

04:00 p.m. to 05:30 p.m. - Musical Opera – Thyagaraj's "Nauka Charitram"

**Additional details available at TFAS web site www.tfas.net**

**For further information, please e-mail president@tfas.net or call 732 390 5776 (after 7 pm)**
**We need volunteers for organizing the event; please e-mail if you can help.**

**This event, like all other TFAS sponsored events, is supported by generous contributions of TFAS membership and the general public. Your donations are tax-exempt under IRS code. While making the donations over $25, please let us know if your employer has a matching contribution program.**

**For directions call the venue call (908) 725-4477 or Visit temple web site www.venkateswara.org**

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

OPEN - Monday to Saturday
Weekends & Evenings Available

By Appointment Only
Most Insurances Accepted

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals

## మెఱుపులు : చారిత్రిక కావ్యరచన - II

-వేమూరి వేంకట రామనాథం

ఇదినా "స్వాతంత్ర్య సిద్ధి" కావ్యం ఆధారంగా వ్రాసిన వ్యాసం. మొదటి భాగం క్రిందటి సంచికలో ప్రచురించబడినది. ఈ కావ్యనిర్మాణంలో ఒక ప్రముఖ సమస్య రేకెత్తింది. భారతదేశం కోసం - అనగా సమగ్ర భారతదేశం కోసం - గాంధీ ప్రభుతులు పోరాడారు, ఎన్నో బాధలకు ఓర్చి. తుదిని ముస్లింల ముఖ్యనాయకులు మేము వేఱు, మాకు ఒక ప్రత్యేక దేశం కావాలి అని పట్టుబట్టారు. గాంధీ మొదలయిన పెద్దలెవ్వరుకు ఈ వాదన సరి యనిపించలేదు. వీరు కాదన్న కొలది వారి పట్టుదల హెచ్చయింది. గాంధీ జిన్నాకు ఎన్నియో అనూహ్యమైన ఆనుకూల్యములు, అఖండ భారతదేశపు ప్రధానిత్వం కూడ ఈయనుంకించాడు. నెహ్రూ కాదనలేదు. ప్రజాబాహుళ్యంలో మాత్రం అశాంతి దద్దరిల్లింది; గాంధీమీద కోపంతో వారు దద్దరిల్ల మొదలు పెట్టారు. "ఇత్తువె ప్రధాని పదవి నీ యిచ్చ కొలది, చూడుమీ యది నీయబ్బ సొత్తుకాదు" అని రేగారు.

ఇక్కడ నేను మనవి చేయదలచిన అంశం ఏమంటే, నేను - రచయతను - హిందువును. విషయం హిందువులకు అసహనం కూర్చేది. ముస్లింల పట్టుదల తగనిదని హిందువులు, చాల అగ్రేసరులైన ముస్లింలు కూడ - అజాద్, షేక్ అబ్దుల్లా, గఫర్‌ఖాన్ మొదలైన వారు - తలపోశారు. ఆసన్నివేశం కావ్యస్థం చేయటంలో కవికి కావలసినది అనంతమైన సౌహార్ద్ర చింతనము. హిందువుగా నేను అత్యుగ్ర మనస్థితిలో పద్యాలల్లటం భావ్యం కాదు. తగినంత స్థాయిలో మాత్రమే ఆసమస్యను గుఱించి "అటుఇటు" పద్యములల్ల వలసిన అవసరం ఉన్నది. లేనట్లయితే అది రాజకీయ వాదంలా పరిణమిస్తుంది కాని, నాలుగు కాలాల పాటు నిల్వవలసిన కావ్యంగా ప్రకాశించదు. ఈ విధమైన ఆందోళన నాలో నిండుగా ఉండనే ఉంది.

ముస్లింలు హిందువులను ఎంతో బాధపెట్టారు. హిందువులు మాత్రం? ఈ రెండవ విషయం అణచి పెట్టటం భావ్యం కాదు, అందులో హిందువు నయిన రచయతగా నేను, రెండు పక్షాల వారు చేసిన దారుణకృత్యాలను వీలయినంత వఱకు పక్షపాతరహితంగా వర్ణించ వలసిన అగత్యం ఉంది. ఆకారణంగా "ముస్లిములు హిందువులను చంపుటను జూసి హిందువులు ముస్లిముల మీద నెగిరి పడిరి హిందువులు ముస్లిముల చంపుచిందు జూసి హిందువుల మీద ముస్లిము లెగిరిపడిరి" అన్న సమవీక్షణ శ్రుతిలో కొన్ని అధ్యాయాలు అల్లాను. బీహారు, బెంగాలు, పంజాబులలో జరిగిన తీవ్రమతకలహాలను నిష్పాక్షిక దృష్టితో వర్ణించాను.

ఈ వర్ణనలలో ఒక విశేషం చెప్పవలసినదున్నది. ఎన్నో ఘోర సంఘటనలు జరిగినాయి గదా! అవి పైన చెప్పిన విధంగా వర్ణించి, కొన్ని చిన్న కథలను అల్లాను, మానవికతా దృష్టి, హృదయస్పందన ఉద్ధృతంగా ఉండగలదన్న ఊహాతో. వాటిలోని ప్రధాన - అంశాలను మాత్రం ప్రస్తుత చర్చకు అనుగుణమైన రీతిని అతి క్లుప్తం తెలియపఱుస్తాను.

ఒకటి: కలకత్తాలో ఉస్మాన్ కుటుంబం తన హిందూ స్నేహిత కుటుంబాన్ని రక్షణకై తమ యింటికి ఆహ్వానిస్తారు, తన స్నేహితుడు ఫజర్ "వద్దు" అని సలహా చెప్పినా ఆహిందూవనిత పుట్టినదినం నాడు ఫజర్ కుటుంబం వచ్చి రసగుల్లాపొట్లం బహుమతి ఆమెకిచ్చి తమకు వేఱే పని యున్నదని వెళ్ళిపోతారు. ఆమె పూజ అయిన పిదప, ఒక రసగుల్లా తిని క్రిందపడి చని పోతుంది. మనసు చెదిరిన ఉస్మాన్ భార్య కూడ ఒకటి తిని పడిపోతుంది. ఆమె చిన్న కూతురు పరుగెత్తుకుపోయి ఫజర్ కుటుంబానికి చెబుతుంది. ఫజర్ భార్య ఒక్క గంతున వచ్చి, తమ బహుమానం ఎంత దుర్మార్గబహుమాన మయినదో గ్రహించి, తనకు తెలియకే తన భర్త రసగుల్లాలలో విషం చిందించినట్లు గ్రహించి, తన ప్రాణస్నేహితురాండ్ర మరణాలకు దద్దరిల్లి, తాను కూడ ఒక రసగుల్లా తిని క్రింద కొరుగుతుంది. ఉస్మాన్ గాంధీ యొద్దకు ఏడుస్తూ పరుగెత్తాడు. అప్పటికి ఫజర్ కు జరిగినది తెలిసి, తన భార్య మృతదేహం చూసి, గాభరాతో గాంధీ యొద్దకు పరుగెత్తుకు వస్తాడు, క్షమాభిక్షకై.

రెండు: ఒక చిన్న కల్పన. కలకత్తాలోనే, ఒక యువకుడు గాంధీ యొద్దకు పరువెత్తుకు వస్తాడు, తన భార్యను, పిల్లవానిని "మఱొక" మతం దుండగీడు వచ్చి చంపాడని యేడుస్తూ. ఆక్షణమే ఒక చిన్న బాలుడుకూడ పరువెత్తుకు వచ్చి "గాంధీ తాతయ్యా, భయమయ్యా, తల నుండి పాదాల వరకయ్య, మొత్తము వణకులయ్య," తన ముందే దుష్టులు తన తల్లిని తండ్రిని చంపి తనను ఏకాకి ని చేశారు," భయంతో నేను పరుగు మీద యిక్కడకు వచ్చాను, నాకిప్పుడు తండ్రి లేడు" అంటాడు. గాంధీ వానిని దగ్గఱకు తీసికొని, నిమిరి, "చింతను వీడు, కుఱ్ఱడా! నాయన నీకు దక్కె నటు నాతరి చూడుము నిల్చియున్న చింతాయుతచిత్తునిన్, కలిసినట్టుల దగ్గఱ చేరు రిద్దరున్" అని వారిని - "ఎవడో తెలియని తండ్రియు, నెవరో తానెఱుగ నట్టి యా బాలకునిన్" దగ్గఱ చేర్చాడు, "క్రొత్తదౌ సుఖానుభవముతో."

మూడు: "హిందువు డన్న చాలు ..... ముస్లిము విషాగ్రకృపాణము నెత్తి గంతె .... నట్టులె ముస్లిము జూచినంతనే

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

## DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

చిందులు త్రొక్కె హిందువుడు ఛేదనకై శివమెత్తినటులన్" పంజాబులో (విభజన సమయంలో) ని పరిస్థితి యిది. అమృతసరములో ఒక ముదుసలి, వాని కూతురు రజియా ఉండేవారు. ఆమె ప్రేమించిన షేక్ కొంచెం దూరంలో నివసించేవాడు. రాడ్ క్లిఫ్ పంజాబు విభజన రేఖకు పశ్చిమంగా (పది మైళ్ళ దూరంలో) అతడు, తూర్పుగా ఆమె ఉండటం జరిగింది. పశ్చిమంగా వలస పోవ నిష్టంలేని రజియాను ఆమె తండ్రిని చూసి, షేకు "నేను కూడ ఇక్కడకు (తూర్పు పంజాబుగా క్షణంలో మారి) ఇక్కడకు వస్తాను" అనగానే, ఒక సిక్కు "అలాగా" అంటూ ముందు అతనిని, తరువాత ఆపిల్లను పొడిచి చంపాడు. ఈ ఘోరం భరించలేక, "గుండె సడివిడి ముదుసలి కూలిపోయె;" "గుండె అదరి సిగ్గున సింగు కూలి పోయె".

నాలుగు: ఒక "పసిపాప కథ". ఇది కూడ "ఆరోజులలో" పంజాబులోని కథ. ఒక ముస్లిం అనుకోకుండా దొరికిన ఒక పసిపాపను చేతిలో పట్టుకుని యుండగా వెనుకనుండి తనను "ఒరేయ్ సయ్యద్" అని భయంకరంగా ఎవరో వెంట పడుతున్నట్లు గమనిస్తాడు. వెంటనే ప్రక్కనున్న యింటిలోనికి రక్షణకై జేరుతాడు ఆపాపాయితో కూడ. అక్కడి గృహిణి ఆ పాపను ముద్దాడి దాని మెడలోని "లక్ష్మీ" బిళ్ళకు మరింత మురిసిపోయి, పాపకు, వానికి పాలు అందిస్తుంది. ఇంతలో తిరిగి బైటనుండి దౌర్జన్యంగా కేకలు "సయ్యద్" అంటూ వినిపిస్తాయి. ఆకేకలు వేసినవారు దగ్గరై, యీ యింటి తలుపులు పగలగొట్టుకొని లోనికి వస్తారు, "అరేయ్, యిక్కడచేరావా తప్పించుకుందామని?" అంటూ వానిని వారు కత్తితో పొడిచేముందే వాడు ఆగృహిణిని చంపుతాడు. చివరకు ఆపసిపాప మాత్రం ఏడుస్తూ మిగిలియుంటుంది.

ఈ కథలను సూక్ష్మంగా ఎందుకు చెప్పానంటే, నేను హిందువునైయున్నా, జరిగినవి పక్షపాతం లేని దృష్టితో, దుష్టులు రెండు ప్రక్కలా ఉన్నారని చూపుతూ, రెంపక్షాలలోను మంచివారు కూడ ఉన్నారని తెలియపరుస్తూ, మొత్తం మీద ఆరోజులలో - భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే గడియలలో హిందూముస్లిం జట్టులు ఎలా భీభత్సం కలిపించారో సూచించటమే నా ప్రధానాశయం.

మఱొక వర్గబాహుళ్యానికి చెందిన భారతీయ స్పందనను నివేదిస్తాను.

"పొండు పొండు ఆంగ్లులార, పొండు పొండు సీమకున్
పొండు భారతాంబ వీడి, పొండు తక్షణమ్ముగా"

అని పొండు పొండు" ఉద్యమం (Quit India Movememnt) ఆంగ్లేయులపై సాగించిన భారతీయుల ఉన్నత ప్రతినిధి జవహర్ లాల్ నెహ్రూ యే స్వాతంత్ర్యం వచ్చిన మఱుక్షణం భారత దేశానికి తాత్కాలికంగా అధికాధిపత్యం (Governor General) పదవిని వహించుమన్న ఆహ్వానం ఆంగ్లేయుడు, అంతవఱకు వైస్‌రాయిగా ధీమా చెలాయించియున్నవాడు మౌంట్‌బాటన్‌కు ఇచ్చాడు. మౌంట్‌బాటన్ "విస్మయము", "విభ్రాంతి" పొందాడు. అప్పుడు నెహ్రూ చేత నేను పల్కించిన సీస పద్య చరణాలు క్రింద పూర్తిగా పొందు పఱుస్తున్నాను, ఏల నంటే అవి, వ్యక్తులుగా ఆంగ్లులకు, రాజకీయాధిపత్య మాంద్యంలో ఉన్న ఆంగ్లులకు, స్పష్టంగా తెలియజేస్తాయి.

సీ. ఆంగ్లేయ జనము మా యరి వర్గమా, కాదు
తెల్ల దొరల పొత్తు నొల్ల మంతె
ఆంగ్లేయ మేధను నల్పమందుమ కాదు
తెల్లవారి కుయుక్తి నొల్లమంతె
ఆంగ్లేయ సహాయ మనవసరమ, కాదు
తెల్లదోపిడి బొల్లి నొల్లమంతె
ఆంగ్లేయ సాంగత్య మనుచితమా, కాదు
తెల్లల చేమొట్టు నొల్ల మంతె
గీ. మానవులుగ సమానులై మసలినపుడు
ఆంగ్లులును మాకు సోదరు లగుదురయ్య!
ఎత్తుపల్లము లూహించి యేలినపుడు
తెల్లముచ్చుల యునికి మేమొల్ల మంతె."
(స్వాతంత్ర్య సిద్ధి, పుట 229)

ఈ పద్యము కూర్పులో కూడ ఏవి ఆంగ్లేయులవి ఆదరణీయములో, ఏవి నిరాదరణీయములో స్పష్టముగా "తోడ తోడనే" తెలియజేయ బడినాయి. ఆంగ్లేయ జనము, మేధ, సహాయము, సాంగత్యము "ఉచితమే" కాని తెల్లదొరల పొత్తు, తెల్లవారి కుయుక్తి, తెల్ల దోపిడి బొల్లి, తెల్లల చేమొట్టు "ఒల్లము". మానవులు సమానులై మసలుటకు, ఎత్తుపల్లములతో ముచ్చులై ఏలుటకు గల వ్యత్యాసం చూపించబడింది. మొదటి పరిస్థితి ఒక గూడి నప్పుడు ఆంగ్లులు మన మైత్రికి అర్హులు; రెండవ పరిస్థితి ఉన్నంత వఱకు వారు "పొండు పొండు" బహిష్కరణకు అర్హులు.

మఱొక ఉదాహరణము "భారత లక్ష్మీ రత్న హారము" అధ్యాయంలో కాంగ్రెసు స్థాపనలో ప్రధాన పాత్ర వహించిన "హ్యూమ్" అను ఆంగ్లేయుని అభినందిస్తూ ఒక సీసం వ్రాశాను. "ఎన్ని అర్హతలున్న ఈదేశజననమ్ము వెలితియై <u>**యుంటకు**</u> కలుగువాడు" అన్న పాదం కూడ ఇరికించాను - తెల్లదొర యయ్యు హ్యూము , సఫుల్లచతురుడుల్లమున నచ్చ దొరతనమున్నవాడు." అని వానిని నుతించాను.

ఈ కావ్యం ఆంగ్లుల నుండి భారతీయులు స్వాతంత్ర్యం గుంజుకొనే యితివృత్తం కలది అయినా, ఆ రాజకీయదృక్పధానికి సమానాంతరంగా మానవతా నిర్బంధనలను పాటించాను. ఈ విషయం




16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website: www.sonajewelers.com

చార్విత్రికకావ్యరచనలో ఎంత ప్రముఖమో పాఠకులే ఊహించగలరు. కవి, తన ఆవేశంలో , కవితాధ్యేయమైన సత్య చింతనము, నిష్పాక్షికత, మఱువరాదు.

చార్విత్రిక కావ్యంలో కల్పనకు గల అవకాశం గూర్చి రెండుమాటలు నివేదిస్తాను. కల్పన అన్న శబ్దానికి సరియైన అర్థం ప్రప్రథమంగా మనం గమనించాలి. ఇది రెండు తరగతులకు చెందినది. ఒకటి ఏవిషయమైనా పద్యస్థం చేయటంలో ప్రయోగించే కల్పన. ఇక్కడ అలంకారాలు, శబ్దవైచిత్రి, వర్ణనాక్రమము మొదలయినవి ప్రధాన ప్రాముఖ్యం వహిస్తాయి. ఇవి లేనిదే కవిత్వానికి శోభ లేదు. రెండవది, కథనే ఇటుఅటుగా కల్పించటం. కొన్ని ఉదాహరణలు ఇంతకు ముందే భారతభాగవతాల పరంగా సూచించాను. (అలాంటివి ఎన్నో ఉన్నాయి) కళాపూర్ణోదయం వంటి స్వతంత్ర్య కావ్యంలో కవి తన యిచ్చవచ్చినట్లు మలుపులు త్రిప్పవచ్చును. ఇక చార్విత్రికకావ్యంలోనో, ఇలాంటి అవకాశం తక్కువ. కవి తన యిచ్చ వచ్చిన రీతిని - లేక చదువుటకు బాగుంటుందన్న ఆశతో గాని - "జరిగినది" మార్చుచేసి మఱొక రకంగా చెప్పటానికి వీలులేదు. అందున, ఇటీవలి చరిత్ర విషయంలో మఱింత జాగ్రత్త వహించవలసి యుంటుంది. ఏమనగా, జరిగిన కథ "ఇలాంటిది" అని చాల మందికి ఎంతోకొంతగా తెలిసియే యుంటుంది. దానికి భిన్నంగా వ్రాస్తే, చరిత్రను మార్చిన కవితాసక్తిగా అది నవ్వుల పాలు కాగలదు.

ఈ గట్టి ఆకాంక్షకు కట్టుబడి వ్రాసిన చార్విత్రిక కావ్యంలో వస్తు కల్పనలో కవికి స్వాతంత్ర్యం చాల తక్కువగా ఉంటుంది. నా "స్వాతంత్ర్యసిద్ధి" లో ప్రధాన కథ లోని ముఖ్యాంగాలు జరిగినవి జరిగి నట్లే నిరూపించాను. పైన నేను సూక్ష్మీకరించిన కథలు కల్పితములే గాని, అవి జరిగిన ఉదంతాలకు సరిసమానాంతరంగా ఉంటాయి. అలాంటి వెన్ని సంఘటనలు నిజంగా సంభవించినాయో - నిజంగా, వాటికి మించినంత ఘోరములైనవి!

అయితే నేనొక విశిష్టమైన కథా వస్తు కల్పన చేశాను, తుట్టతుదిని. అది "ఉత్తరకాండ" గా పేర్కొన్నాను. భారత స్వాతంత్ర్య సిద్ధి యొక్క సువర్ణోత్సవ సందర్భంలో జరిగిన ఉత్సవాలను దర్శించ వలెనన్న ఆరాటంతో మన పూర్వనాయకులు - గాంధీ ప్రభుతులు - భారత దేశానికి వస్తారు. వారికి అప్పటి దేశపరిసిత్థులు విభ్రమము, బెగడు కల్పిస్తాయి. గాంధీని జూచి ఒక వాణి మ్రోగుతుంది.

బ్రతికి పోతివి బాపు నీ వపుడు చచ్చి
భగ్న మానసి యొకని శతఘ్నితోడ
బ్రతికి యుండినచో చత్తు వయ్య నేడు
కనని వినని విసంపు వంకరల తోడ

మఱొక వాణీ మ్రోగింది:

శా. బాపూ, ఎచ్చటనుండి వచ్చితివో పూర్వధ్యాసచే, కంటివే
నీ పావిత్ర్య ము నేటి భారతము నందెట్లున్నదో

ఈ మ్రోతలు విని,

చ. జవహరు మోము వంచుకొని సన్నగ జారెను, వాని వెంటనే
నివురున దాగు నిప్పు వలె నిక్కుచు పోయెడు వల్లభాయియున్ "

శా. హిందూ ముస్లిము భేద దుర్భర మతాహ్ని తట్టుకో లేక, యా
క్రంద క్షోభను క్రుంగిపోయిన అఖాద్ కంపించి ... దుఃఖించి
పో యెందా వచ్చిన త్రోవనే యెచటకో యీ విశ్వ గోళమ్ములో గాంధీ

అన్నాడు:

శా. నేనుం బోయెద చిట్ట చీకటులు లేనేలేని నిత్యప్రభో
ద్యాన క్షీర సరోవరమ్మునకు."

చివరకు వారందరు ఇలా వాపోయి తిరిగి రమ ఊర్ధ్వలోకాలకు పోతారు.

గీ. "సెలవు భారతి, మామనుమలను చూడ
వచ్చితిమి నేడు బంగరు పండు వగుట
కడుపు నిండిన దూర్ధ్వ లోకములవైపు
వెడలుచున్నాము వెల్గుతీవెలను కలిసి "

ఇదంతా ఒక కల్పన. నిజంగా వారు వచ్చారా? ఎక్కడినుండి? కాని ప్రధానోద్దేశ్యమేమంటే, వెనుకటికి నానాటికి పరిస్థితు లెంతగా (నైతికంగా) దిగజారుతున్నాయో సూచించటం, ఆనాటి వృద్ధ నాయకులు (పవిత్ర జీవులు) వచ్చి యీనాటి పరిస్థితుల కెంత ఆక్రందన చెందారో సూచిందటం.

సమాపనంలో రెండు ముఖ్యమయిన గమనికలు - చార్విత్రిక కావ్యం వ్రాసే సందర్భంలో ఒకటి, సొంపుగా ఉంటుదన్న భ్రమతో కల్పనను సత్యం నుండి వేఱు చేయరాదు. రెండు, కవి యొక్క వైయుక్తిక పరిస్థితులతో ఇతివృత్త నివేదనను కల్మషం చేయరాదు.

ఈ రెండు ఆంక్షలు పాటించకపోతే, ఆకవితకు క్షణికమైన మెప్పు కల్గినా, దీర్ఘకాల ఆమోదం కలదు. కవీంద్రులు "లోనారసి మేలునా" అనే నన్నయ సూక్తికి అది భిన్నంగా ఉంటుంది. సత్కవిత్వ లక్షణానికి దూరంగా ఉంటుంది.

ఈ వ్యాసం ప్రధానంగా కావ్య వస్తువును గూర్చి, తీసుకున్న పాత్రలను గుఱించి వ్రాయ బడింది కాని; అందలి "కవిత" ను గూర్చి కాదు.

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.


Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS
Travel Services
Representative

# Shanthi Travel, Inc.

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

**SATYAM SRIKONDA, PRESIDENT**

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time